

# ప్రియబాంధవి

మధురాంతకం రాజారాం

టంగుటంగున గంట మ్రోగగానే దెంగు దెంగున దూకుతూ కుర్రాళ్ళు బయటికి వెళ్ళి పోయారు. మొదటి రెండు పీరియడ్లూ మూడు నాలుగు తరగతులకు పాఠం చెప్పడంవల్ల, సత్య మూర్తి నాలుక పిడచగట్టుక పోయింది. తల్లితో సహా సత్యమూర్తి కాపుర ముంటున్న యిల్లు పాఠశాలకు కూతవేటుదూరంలోనే ఉంది. కత్తి వాదరలా మిడిసిపడుతున్న ఉదయకాలపు ఎండలో మెల్లగా కాళ్ళీడ్చుకుంటూ వచ్చి 'కాసిన్ని మంచినీళ్ళిస్తావా, అమ్మా' అంటూ ముందంకణాల వారింటి అరుగుపైన కూలబడిపోయాడు సత్య మూర్తి.

లోపలలో గ్లాసు గుటగుటలాడుతున్న చప్పుడైతే వినిపించింది సత్యమూర్తికి. ఏ క్షణాని కా క్షణం ముసలావిడ ఈవలికి రావచ్చుననే అనుకుంటు న్నాడు సత్యమూర్తి. అతడలా వేచివుండగానే ఒకటి, రెండు నిమిషాలు గడిచిపోయాయి

విస్మయంతో వెనుదిరిగి ద్వారంవైపు చూచాడు సత్యమూర్తి.

చూచిన క్షణంలో గుండె జల్లుమనగా కూర్చున్న వాడు కూర్చున్నట్టుగానే కొయ్యబారిపోయాడు సత్యమూర్తి.


ఆ దృశ్యం అలాంటిది!

శృంగారభావాన్ని పెల్లుబికనీయని సిగ్గులా, ఆకులమాటున అణగియున్న పువ్వుగుచ్ఛంలా తాను మాత్రం దాపుకు అనకుండా లోపలనిల్చుని, నీళ్ళ గ్లాసును ఈవలి కందిస్తున్న ఆ అమ్మాయి ఎవరో సత్యమూర్తికి తెలుసు.

ఆమె పేరు పంకజం!

ఎక్కడో కొండ కొలనులో వికసిస్తుంది పంకజం! అది అందాలకు నెలవే! ఆనందాలకు మందిరమే! కానీ ఒడ్డున కాలు మోపగానే బుడుంగున లోపలికి ఆహరించి వేసేవూబి సంగతేమిటి? ఒకవేళ వూబిని ఉత్తరించి నా కబంధహస్తాలు దాచుకున్న నాచుమాటేమిటి? నీలిరంగు సిరా లాంటి చిక్కని నీటిలో మొసళ్ళు తిరగడం లేదన్న నమ్మక మేమిటి?— అందుకేబళ్ళెరుగని శివం పనికిరా వనుకుంటాడు సత్యమూర్తి!





పంకజమంటే సత్యమూర్తికి భయం !

కానీ ఆ భయంలో ఒక మైమరుపు లేక పోలేదు

పంకజంయొక్క ఆకర్షణ అలాంటిది. అది హృదయాన్ని విహ్వలంచేసిపారేస్తుంది. కొండ కొమ్ములోనుంచీ కొలనులో దూకి పంకజాన్ని కోసుకోకపోతే ఊపిరి నిలిచిపోతుం దనిపిస్తుంది ఎప్పటికప్పుడు—ఇదిగో దూకబోతున్నావు దూకే స్తున్నావు—అంటూ తన మనసే తనను వేగిరింప చూస్తుంది పదిమందిలో మూర్తీభవించిన వైరాగ్యంలా మసలుకోవడం సులభమే ! కానీ మనసు లోపలి ఈ ఆకర్షణను అధిగమించడం దుస్తరం

ఎందుకు అధిగమించాలి—అంటూ మనసు లోపలి మనసు సత్యమూర్తికి ఎదురుతిరగడం కూడా కద్దు

అందు కొక "రెడిమేడ్" సమాధానం ఉండనే ఉంది—పనికిరాదు పనికిరాదు ఒళ్లెరుగని శివం పనికిరాదు

సత్యమూర్తి ఆలోచనలు సత్యమూర్తివి కానీ లోపల ఎంతసేపని విగ్రహంలా నిల్చోగలుగుతుంది పంకజం ! నిల్చున్న తీరులో కదలిక కలిగిందేమో, ఆమె చేతిలోని గాజులు కూడా కదిలాయి.

ఆ కదిలిన గాజులు—హోయీ అర్భకుడా ! అందు కోవయ్యా గ్లాసు—అంటూ తనను ఎగతాళి పట్టిస్తున్నట్టున్నాయి

సత్యమూర్తి గ్లాసు చేతికితీసుకున్నాడు. రెండు గుక్కల్లో గ్లాసును ఖాళీ చేసేశాడు

చక్కెర దిని చేదనగూడదు

చందమామను చూచి కళ్లు మూసుకో గూడదు.

అందుకే, ఎంతగా తన కిష్టం లేకపోయినా 'నీళ్లు చాలా తియ్యగా ఉన్నాయి' అంటూ సత్య మూర్తి ఓ కాంప్లిమెంటు సమర్పించుకున్నాడు

ఇంటర్వెల్ పూర్తికావచ్చిందేమో, ఎవరో కుర్రాడు అయ్యవారు లేకపోవడం చూచి ఎడతెగ కుండా గంట మ్రోగించేస్తున్నాడు

ఆ ఘంటారావం సత్యమూర్తికి తనపైన గెలుపుసాధించిన ఏదో ఒక మహత్తర శక్తి యొక్క విజయగర్వానికి సంకేతంలా వినిపిస్తోంది

సత్యమూర్తి పైకి లేచాడు నాలు గడుగులు ముందుకు వేశాడు అయిదో అడుగు వేయ బోతూ ద్వారంవైపు చూచాడు

ఆనందం లాస్యమాడుతున్న నీలి లోచనాలతో, మంచులో తడిసి నీరెండలో నిగ్గులు దిద్దు కుంటున్న గులాబీ పువ్వులాంటి ముఖ మండలంతో, ముద్ద మందారంలాంటి పెదవిపైన విద్యుద్దీపం లాంటి లేనగవుతో క్షణంలో సగంసేపు మాత్రమే కనిపించింది పంకజం ఆ తరువాత మబ్బులో మాయమైపోతున్న మెరపుతీగలా తలుపుచాటుకు జారిపోయింది.

'భగవంతుడా ! ఏమిటీ పరీక్ష ?' అనుకుంటూ సత్యమూర్తి గాబరా పడిపోయాడు.

అడివిపాలెం వచ్చి ఉద్యోగజీవితం ప్రారంభిం చిన కొత్తలో ఒకానొక శుక్రవారంనాటి ఉదయం సత్యమూర్తి మొదటిసారిగా పంకజాన్ని చూచాడు

ఎందుకోగానీ ఆరోజు పాఠశాలకు సెలవు అరుగుమీదైన పడుకుని సత్యమూర్తి ఏదో పుస్తకం చదువుకుంటున్నాడు హృదయాన్ని స్పృశించే మధురమైన భావం ఎదురైనప్పుడల్లా పుస్తకం మూసిపెట్టి ఆకాశంవైపు చూడడం సత్య మూర్తి అలవాటు తన అలవాటు ప్రకారం అత డొకసారి ఆకాశంలోకి చూచాడో లేదో హఠా త్తుగా ప్రత్యక్షమైంది పంకజం

ఎట్టఎదుట రెండంతస్తుల మేడ మేడపైన డాబా డాబాపైన పిట్టగోడ కానుకొని శిరో జాల చిక్కు విడదీసుకుంటూ ఉంది పంకజం.

అవి చలికాలపు రోజులు. పైగా ఆనాడు నల్లటి మబ్బులు గుడారం వేసుకుని లోకాన్ని రిఫ్రి జరేటరుగా చేసిపెట్టాయి ఎంతసేపటికీ కురులు ఆరలేదేమో, చక్కా డాబాపైకి వచ్చింది పంకజం మబ్బుల వెనుక జాము ప్రొద్దెక్కినా ఆడవిలో యింకా ఈదరగాలి విసవిసలాడుతోంది. పంకజం గాలి కెదురుగా నిల్చుంది దుందుడుకుతనం పిల్ల తెమ్మెరల సొత్తు అవి అవకాశం దొరకగానే పంక జంతో సరాగాలు ప్రారంభించేశాయి !

కళ్లు మూసుకున్నాడు సత్యమూర్తి మూసిన కళ్లు తెరవకుండా తటాలున పైకి లేచి, గబా లున యింటిలోపలికి వెళ్లి తలుపుమూసి గడియ వేసుకున్నాడు.

"అదేమిట్రా సత్యం ! పొగ బయటికి పోకుండా తలుపు మూసేస్తున్నా వెందుకూ ?" విస్తుపోతూ ఆడిగింది పార్వతమ్మ

"నీకు తెలియదులేవే అమ్మా ! ఊరుకో, ఊరుకో" అన్నారు సత్యమూర్తి

తనేమో ఉద్యోగిగా ఈ వూరికి వచ్చాడు. వచ్చినవాడు ఎలాగైతే వచ్చాడో అలాగే తిరిగి వెళ్లి పోవడం శ్రేయస్కరం ఉడుముకు వూళ్లో పెత్త నాలు క్షేమాన్ని చేకూర్చవు ఆదీగాక నూరేళ్ల ప్రణాళికగా తాను రూపొందించుకుంటున్న ఆదర్శ జీవితంలో తుచ్ఛమైన లోటు సత్యాలకు తావులేదు

అంతవరకు బాగానే ఉంది ! కానీ డాబాపైన కనిపించినట్టే కనిపించి, అలాగే కదిలివచ్చి కను పాపల్లోనే కాపురం పెట్టుకున్న ఆ ప్రతిబింబాన్ని ఎలా చెరిపివేయగలడు సత్యమూర్తి ?

నాలుగు రోజుల తర్వాత ఓ రోజు మధ్యాహ్నం బడి విడిచిపెట్టి యింటికి తిరిగివచ్చాడు సత్య మూర్తి పెట్టెలో ఉండవలసిన తన పుస్తకాలు బయటపడి ఉన్నాయి దీగుడులో ఉంచిన పుస్త




కాలు పెట్టెలోకి వచ్చేశాయి. "ఇదేమిటమ్మా ఈ గల్లంతు' అంటూ తల్లివైపు చూచాడు సత్య మూర్తి

"ఆ అమ్మాయిరా సత్యం ! నీ పుస్తకాలన్నీ గాలించేసింది. మళ్లీ తీసుకొస్తానని చెప్పి నాలు గైదు పుస్తకాలు తానే తీసుకెళ్ళింది."

పుస్తకాలమాట దేవు డెరుగు ! — మనసును కలచివేయకపోతే తనకంతే చాలు ననుకున్నాడు సత్యమూర్తి

మళ్లీ నా లు గు రో జు లు గడిచిపోయాయి. మధ్యాహ్నం భోజనానికి కూర్చున్నాడు సత్యమూర్తి. తాలింపు అన్న పేరుతో ఎంచినట్టుగా నాలుగు చిక్కుడుకాయలు వడ్డించింది పార్వతమ్మ











"ఇదేమిటమ్మా, యింత కొంచెం గావా చేయడం ?" అన్నాడు సత్యమూర్తి.

"నేనేమో గిన్నె నిండుకూ వేశానురా సత్యం! బాగున్నాయని చెప్పి ఆ అమ్మాయి గిన్నె ముందు పెట్టుకుని కూర్చుంది. అప్పటికీ నయం! దేవుడి ప్రసాదంలా నీకు నాలుగు కాయలు మిగిలించింది" నిండుగా, నిర్మలంగా నవ్వుతోంది పార్వతమ్మ.

"నవ్వింది చాల్లేవే అమ్మా! కావలిస్తే తాలింపు మాత్రమే గాదు. కూరా, చారూ, అన్నం అంతా కలిపి కొట్టేసినా నా కభ్యంతరం లేదు అమాత్రం శిక్షతో ఆవిడ మనల్ని వదిలిపెడితే చాలు" అన్నాడు సత్యమూర్తి.

పార్వతమ్మకు అర్థం కావడంలేదు. తన కర్థం కానప్పుడల్లా, బహుశా అవన్నీ కొడుకు పుస్తకాల్లో నేర్చుకున్నమాటలేమోనని వూరుకోడం పార్వతమ్మ స్వభావం!

పుస్తకాలకు భద్రం లేదు. తాలింపు తన దాకా రాదు! అయినా ఫరవాలేదు లెమ్మను కున్నాడు సత్యమూర్తి. ఏం ఫరవాలేదు!! ఆవిడ యింకా యింకా తన జీవితంలోకి చొచ్చుకుని వచ్చేస్తుంది.

వచ్చేసింది కూడా!

తలుపు చాటుకు వెళ్లిపోతూ ఆవిడ నవ్విన నవ్వొక్కటే చాలు — అది వెయ్యి ప్రణయగీతికల పెట్టు!

సత్యమూర్తి కుర్చీలో కూర్చున్నాడు. కుర్రాళ్ళు లెక్కల్లో, చూచిరాతలో నిమగ్నులై పోయారు. సత్యమూర్తి బుర్రలో మాత్రం ఆలోచనలు పొంగెత్తిపోతున్నాయి.

తానురామా తనదంతా అనిరుద్ధుడి కథగా పరిణమిస్తోంది. వంకజమే ఉషాకన్య. వెంకటాద్రి గారే బాణాసురుడు!

వెంకటాద్రిగారు! పొట్టి క్రాపింగుతో, మిలు గురుపుర్యులంతేసి చిన్న కళ్లతో, నల్లటి బొద్దు మీసాలతో ఎదుటి మనిషిపైకి రూక్ష వీక్షణాలు బరపే వెంకటాద్రిగా రంటే సత్యమూర్తికి గుండెల్లో జ్వరం. మహానుభావుడు! తనాయనకు చేసిన అపకార మేమీ లేదు. ఆయనకు తనమీద అంతకోప మెందుకో తన కర్థంకాలేదు. అసలీ వూళ్లో పాఠశాలంటూ ఒకటి జరగడం ఆయన కిష్టం లేదన్న విషయం యిక్కడికి వచ్చాకగాని తనకు తెలియదు. పాఠశాల ప్రారంభమైనప్పటి నుంచీ పదిమందికి తక్కువ గాకుండా పంతుళ్లు మారుతూ వచ్చారు. పోతూ పోయారు. ఆఖరు టీచరు దీపావళి పండుగకు స్వగ్రామానికి వెళ్లొస్తానని చెప్పి వెళ్లినవాడు, సంకురాత్రికైనా తిరిగి రాలేదు ......

కారణం తెలిసే సాధ్యం లేదు! సత్యమూర్తి వాకబు చేశాడు. తీగను కదిపాడేమో, డొంకంతా కదిలింది.

వెంకటాద్రిగారి తాతగారు వేటలో సిద్ధహస్తులు. ఆ వ్యాసంగం మూలంగా ఆయన కానాటి జిల్లా కలెక్టరు జేమ్స్ దొరగారితో పరిచయం కలిగింది. ఆ పరిచయం యిద్దరూ కలిసి [illegible] కోనల్లో సాగించిన మృగయా వినోదాల్లో బద్ధసఖ్యంగా పరిణతి చెందింది. ఉద్యోగ విరమణ తర్వాత స్వదేశానికి వెళ్లిపో దలుచుకున్న జేమ్స్ దొరగారు భారతదేశంలోని తమ మిత్రునికో ఉపకారం చేసిపెట్టాలనుకున్నారు. ఆ సదాశయంవల్ల రెండు గుట్టల నడుమ ప్రవహిస్తున్న చింతలేరు కట్టంగా ఓ చెరువు రూపొందింది. చెరువుక్రింద చిట్టడివిలో మూరెకరాల సుక్షేత్రం తయారైంది. పొలాలకు నైఋతి మూలగా వెంకటాద్రిగారి తాతగారు తమ కో నివాసగృహం నిర్మించుకున్నారు. కానీ మూరెకరాల సాగుబడి ఒక రిద్దరితో జరిగే తతంగం కాదు. అందుకోసం పది పదిహేను కుటుంబాలే అడవిలోకి తరలి వచ్చేశాయి

ఇది అడవిపాలెం తాలూకు స్థల పురాణం

పోగా నిరక్షరాస్యతను నిర్మూలించడానికి ప్రభుత్వమువారు తలపెట్టిన ప్రయత్నాల్లో 'రెండు వందలా యాభైమంది కొక పాఠశాల' అన్న నిర్ణయం మూడేళ్ల నాటిది. పెదబాబుగారి అనుమతి కోసం మడిగట్టుకుని కూచోకుండా అడవిపాలెంలోని ఎల్లయ్యలూ, పుల్లయ్యలే ముందుబడి ప్రభుత్వ సహాయానికి స్వాగతం పలికి పలుకూటాని కొక పూరికొట్టం వేయించారు.

అడవిపాలెంలో బడి ప్రారంభమైంది.

బడి ప్రారంభమైన అనతికాలానికే వెంకటాద్రిగా రిందుకు విముఖులన్న వదంతి కార్చిచ్చులా వ్యాపించింది. ఆ విముఖత్వానికి వెనక నున్న కారణం మాత్రం నిగూఢంగానే ఉండిపోయింది.

విద్యావివేకాలు లేనిపోని కుశంకలకు దారితీయగలవన్నది వెంకటాద్రిగారి అనుమానం!

లోకం ఏమైనా మనకేమని హాయిగా అడవిపక్షుల్లాగ కాలం వెళ్లదీస్తున్న తమ ఆశ్రితులు చదువులమూలంగా కొత్త కొత్త మానసిక రుగ్మతలకు గురికావచ్చు నన్నది వెంకటాద్రిగారి సందేహం!

ఉత్తరువు చేతికి తీసుకుని అడవిపాలెం చేరుకో గానే సత్యమూర్తి వెంకటాద్రిగారిని దర్శించాడు. తా నిక్కడి పాఠశాలకు టీచరుగా నియమింపబడి నట్టు తెలుపుకున్నాడు. వెంకటాద్రిగారు సత్యమూర్తి నొకసారి ఎగాదిగా చూచి యింక నువ్వు వెళ్లిపోవచ్చు నన్నట్టుగా తలపంకించారు. సత్యమూర్తి విస్మయంతో వెలుపలికి వచ్చేశాడు.

తీరా బడినీ, బడి పరిసరాలను శుభ్రం చేయించిన తర్వాతగాని సత్యమూర్తికి ఫర్నిచరు సంగతి రిజర్వులవిషయమూ స్ఫురణకు రాలేదు. అవి వెంకటాద్రిగారి అధీనంలో ఉన్నట్టు ఎవరో తెలియబరిచారు. అయితే వెంకటాద్రిగారు మాత్రం 'వీ డెవడు చూచాడు, వీ పొమ్మన్న వెవడు చూచాడు' అన్నట్టుగా కళ్ళెర్రచేసి సత్యమూర్తివైపు చురచుర చూచారు. మతి పోయినంత పనైంది. సత్యమూర్తికి! ఫర్నిచరు గానీ, రిజర్వులుగానీ తన కంటి కింతవరకూ కాన రాలేదని అతడు పైవారికి తెలుపుకున్నాడు. తెలుపుకున్న పదిరోజుల కొకనాటి ఉదయం ఓ సబ్ యిన్స్పెక్టరు నలుగురు పోలీసులతో సహా అడవిపాలెంలో ప్రత్యక్షమయ్యాడు. అతడు సత్యశోధనయానికి వెంకటాద్రిగా రింట్లో లేరు.

కాటు జారుచేసి, కూలీలు లాగి చివరకు వెంకటాద్రిగారి మేడలో మేడమెట్ల క్రిందటి చీకటి గదిలోనుంచి పాతశాలోపకరణాలను బయటికి తీయించాడు యిన్‌స్పెక్టరు. వాటిని సత్యమూర్తికి అప్పగించి, ముట్టినట్టుగా స్టేట్‌మెంటు వ్రాయించుకుని అతడెలా వచ్చాడో అలాగే మాయమైపోయాడు.

ఈ సంఘటన అగ్నిలో ఆజ్యాన్ని పోసింది.

నాటినుంచి నేటివరకూ వెంకటాద్రిగారి కంట పడకుండా ముఖం చాటు చేసుకుని తిరుగుతున్నాడు సత్యమూర్తి ....

సత్యమూర్తి స్మృతిపథంలో పూర్వగాథ పరుగు తీదుతుండగానే బడివేళ పూర్తయింది. కుర్రాళ్లను యిళ్లకు తోలి సత్యమూర్తి గూడా యింటిదారి పట్టాడు.

"ఏమిట్రా సత్యం! మంచినీళ్లు తియ్యగా ఉన్నాయని చెప్పావటగా!" చిరునవ్వుతో అడిగింది పార్వతమ్మ.

"పనిలో పనిగా నీకూ ఒకమాట చెప్పాలమ్మా! ఆ అమ్మాయి మాటి మాటికీ మన యింటికి రావడం మంచిదిగాదు" అన్నాడు సత్యమూర్తి.

"ఎందుకురా సత్యం! భూమిలో పుట్టే పిల్ల గాదురా పంకజం! వచ్చిందంటే పన్నేకాని చేయనివ్వదు. కూచోబెట్టి అన్ని పనులూ తనే చేసుకపోతుంది మనమంటే ఆ అమ్మాయికి ఎంత ఆపేక్షనుకున్నావు ...."

"నువ్వొట్టి వెర్రి మాలోకానివే అమ్మా! నీకు ప్రపంచమంటే ఏమిటో తెలియదు" అంటూ విసుక్కున్నాడు సత్యమూర్తి.

* * *

ఆరోజురాత్రి పేడు గంటలప్పుడు పెద బాబుగారు రమ్మంటున్నా రంటూ సత్యమూర్తికి పిలుపు వచ్చింది.

పిలువందుకున్న సత్యమూర్తి తనకోసం కాచుకుని కూచోకుండా ముసలావిడను భోజనంచేసి పడుకోమని చెప్పి వెంకటాద్రిగారి మేడవైపు బయల్దేరాడు.

పౌర్ణమిపోయిన ఏడో రోజు. ఎటు చూచినా కొవలో చీకటే నడయాడుతోంది. అపాటికే అడివిపాళెం పూరిగుడిసెల్లో ప్రమిద లారిపోయాయి హోరుమ వీస్తున్న గాలిలో పూనకం వచ్చినట్టుగా కదలాడిపోతున్న వేపచెట్ల మధ్య, చిక్కని చీకటిని పొంగద్రోయలేక తెల్లబోతున్న దీపాల కాంతిలో వెంకటాద్రిగారి మేడ యథార్థ దృశ్యంలా గాకుండా నీటిలో నీడలా కనిపిస్తోంది. తెల్లటి మబ్బుల నడుమ దారితప్పిన బాటసారులకు మళ్లీ దిక్కు దిక్కు మంటున్న నక్షత్రాల కేసి చూస్తూ వసారాలో స్తంభాని కానుకొని నిల్చున్నాడు సత్యమూర్తి. రావడమైతే వచ్చాడు గాని, వచ్చిన తర్వాత వెంకటాద్రిగారికి తన రాక నెలా తెలుపుకోవాలో సత్యమూర్తికి తోచడం లేదు. అతనొకటి, రెండు సార్లు దగ్గి చూశాడు. రెండు మూడు సార్లు గొంతుక సవరించుకొన్నాడు. ఎంతగా ప్రయత్నించినా తన రాక గుర్తింపబడిన సూచనలు లేవు.

గంట ఎనిమిదైంది. ఎనిమిదిన్నర కూడా కావస్తోంది. నిల్చునే ఓపిక నశించిపోగా సత్యమూర్తి వసారాలో వేసి ఉంచిన బెంచిపైన కూర్చున్నాడు కూర్చున్నతరువాత పది పదిహేను నిమిషాలకు నిటారుగా కూర్చునే ఓపిక కైతం లేక కిటికీ కమ్మిలపైకి ఒరిగిపోయాడు. కాస్సేపు వసారాలో మిణుకు మిణుకు మంటున్న గుడ్డిదీపంకేసి చూచాడు. ఆఖరుకు కళ్లు మూసుకుని ఆలోచనలో పడిపోయాడు....

ఉన్నట్టుండి వెంకటాద్రిగారు తన కిలా కబురు పెట్టడంలోని అంతర్యం ఏమై ఉంటుంది? తెలిసి తనేమీ అపరాధం చేయలేదు. ఒకవేళ పిట్టకథలో గొర్రెపిల్లలా తెలియక చేశాడేమో! ఐనా తిడతోతూ రుకు అడగడ మెందుకు?

కీచురుమన్న శబ్దంతో తలుపు తెరుచుకుంది.

వెంకటాద్రిగారు వెలుపలికి రాకముందే సత్యమూర్తి లేచి నిల్చున్నాడు. చేతిన్రేళ్లు నులుముకుంటూ "ఎందుకో రమ్మన్నారట ...." అంటూ నీళ్లు నమిలాడు.

తను వెంటనే రమ్మన్నట్టు సైగచేసి వెంకటాద్రిగారు మేడమెట్లెక్కసాగారు.

మేడపైన హాల్లో నాలు కుర్చీలో విశ్రమించారు, వెంకటాద్రిగారు. తాంబూల చర్వణం పూర్తయ్యాక సొగసుట్టు ముట్టించి దింపాదిగా పొగ వదల్తూ "అది కాదయ్యా పంతులూ! నాకు తెలియక అడుగుతున్నాను. గవర్నమెంటువారు వినాయకుడి గుడి అవతలి వైపున ఉన్న జాగాను గూడా నీ స్కూలుకు దఖలు పరిచేశా రేమిటి?" అంటూ సూటిగా ఓ ప్రశ్నను సంధించారు.

సత్యమూర్తి దిగ్గాలు పడిపోయాడు. "అయ్యో! అదేమిటండీ! ఆ జాగా ఎవరిదో నాకు తెలియదు. వీడుగా పడివుండటంవల్ల ఆటల కోసమని కుర్రాళ్ల నక్కడికి తీసుకెళ్లాను ...."

దట్టంగా వ్యాపిస్తున్నపొగ మబ్బుల వెనుక అరమోడ్పు కళ్లతో పడుకున్న వెంకటాద్రిగారు యింకా యింకా నిద్రపోతున్నట్టుగా కనుపిస్తున్నారు.

ఐదు నిమిషాల తర్వాత గాని సత్యమూర్తి తన సంజాయిషీని క్షమాపణతో కలిపి పూర్తి చేయలేకపోయాడు.—"పొరపాటే జరిగింది. మీరు వద్దంటే మానేస్తాను ...."

సొగసుట్టు ఆరిపోయిందేమో, వెంకటాద్రిగారు చివాలున పైకి లేచి గదిలోపలికి వెళ్లారు. ఆయన తిరిగి వచ్చేసరికి ఎంత లేదన్నా పది నిముషాలు గడిచిపోయాయి. మళ్లీ నాలు కుర్చీలో పడుకోబోతూ, యిదివరకెప్పుడూ చూడని చులకనిపాటితో "ఇంకా యిక్కడే ఉన్నావా! వెళ్లు" అన్నారు.

బ్రతుకుజీవుడా అనుకుంటూ సత్యమూర్తి గబగబా మెట్లు దిగేశాడు. ఒక్క పరుగుతో గేటును సమీపించాడు. ఒక్క ఊపుతో తలుపును ముందుకు త్రోశాడు.

అంతే అడుగు వెనక్కు వేసేశాడు.

తలుపులు తెరచిలేవు. వాటి కడ్డంగా తగిలించిన గొలుసుపైన దానికి సంబంధించిన తాళం చెవి కొక్కానికి తప్ప మిగిలిన సొధనా లన్నింటికీ అతీతమైన తాళం ఒకటి—ఆకారంలో కవిల బావిలో


అబలసుధ

స్త్రీలకు సహజముగా వచ్చు బహిష్టు సంబంధమైన ప్రదరము, బహుమూత్రము, అకాలబహిష్టు, అమిత రక్తము, గుండెదడ, నడుము నొప్పులు మొ॥ హరించి బలము నిచ్చును.


ధర. రు 3


ఇండియన్ మెడిసన్ హౌస్
విజయవాడ - 2.


RATNAM'S N-OIL

అంగవరములు బలహీనత చెంది, చిన్న దనమలో తిరిగి యథాప్రకారం ఆరోగ్యసౌఖ్యము ననుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతి కలది. 1 సీసా రూ. 10 లు వి. పి. 1-4-0 కావలసినవారు ముందుగా 1-4-0 పంపేది. ఇందులో స్పెషల్ కరం అర్జంటుగుణమునకు రూ. 25-0-0 లు.

డాక్టర్. రత్నం సన్స్, (Estd 1904)
మలక పేటబిల్డింగ్స్, ఆజంపూరా స్ట్రీట్ వద్ద, హైద్రాబాద్-24 (ఆంధ్రప్రదేశ్)



NTP-192-T6
దక్షిణఇండియా ఆఫీసు
5/140 బ్రాడ్వే మద్రాసు-1.

# ప్రియబాంధవి

నీటిమట్టానికి పైన మెట్టుమీద కనిపించే భారీ సైజు జాపురుకప్ప లాంటిది, ప్రేలాడుతోంది !

సత్యమూర్తి తిక్కలు చూశాడు. పైన గాజు ముక్కలు తాపడం చేసిన బలమైన ప్రాకార కుడ్యాలు. ఎట్టయెదుట కోట తలుపులాంటి యినుపకమ్మీల గేటు ! ఈ రాత్రికి తనిక్కడ బంధితుడు ! ఇదేనా తనకు శిక్ష ? ఇంత సునిశితంగా శిక్షా పథకాన్ని రూపొందించగలిగా వెంకటాద్రిగారు.

భారతీయ శిక్షాస్మృతిలో కొర్టు లేచేంత వరకూ నిల్చునే శిక్ష ఒకటుందని విని ఉన్నాడు సత్యమూర్తి. ఈనాడు వెంకటాద్రిగారి ప్రైవేట్ కోర్టులో అలాంటిదే వేరొక శిక్ష ఉందని తెలుసుకోగలిగాడు.

సత్యమూర్తి కృంగిపోయాడు. లోలోపలే కుమిలిపోయాడు. ఈ నిస్సహాయకరమైన పరిస్థితిలో ఒక్కసారి గొంతెత్తి ఏడ్చేస్తే బాగుండు నన్నంతగా పెల్లుబికిన శోకోద్వేగానికి కళ్ళల్లో నిలిచిన కన్నీటితోనే అడ్డకట్టలు కట్టుకున్నాడు. కాసుక్షణం కళ్ళమూసి తన్ను పెద్దల మాటలను మననం చేసుకుని, తిరిగి వెళ్ళి వసారాలో వేసివున్న బెంచీమీద తన మామూలు ధోరణిలో కూర్చున్నాడు.

కాలం గడిచిపోతోంది. మూసి బొత్తిగా పట్టిపోయిన తర్వాత కూడా, జీవితాశను వదులుకోలేక ఒకటి రెండు విఫల ప్రయత్నాలు చేసి, ఆఖరుకు వసారాలోని దీపం గుప్పున ఆరిపోయింది. భూస్వామ్యంలాంటి గృహాంతర్భాగంనుంచి మసక కాంతి కిరణమైనా వెలుపలికి ప్రసరించడం లేదు. సత్యమూర్తి కూర్చున్నచోటు నిమ్మ చీకటి నిలయం ! కళ్ళు తెరిస్తే కనుపించేది కంబళి లాంటి చీకటిలో స్వరూపాలను దాచుకున్న కొండ కోనలతో, చెట్టు చేమలతో ఆకాశమార్గాలు గొలుసు తీసుకున్నట్టి దృశ్యం ! కళ్ళు మూసుకుంటే కునుకు రాదు. నిద్ర పోలేకుంటి మాట నిజమే. కాని కనుక ఆ కనువు నిండేనాటికీ, కలలు లేని నాటికీ మాత్రమే నిద్ర వస్తుందేమో ....

కాలం ముందుకెళ్ళటం లేదు. అంధకారంలా ప్రాకుతోంది.

ఉన్నట్టుండి ఉలికిపడ్డాడు సత్యమూర్తి.

చీమ చిటుక్కుమంటే వినిపించే ఆ నిశ్శబ్దతలో తలెత్తైన పైన చిరుగాలి పరుగెడుతున్నట్టు సన్నగా ఓ సవ్వడి ....

లేచి నిల్చునేవాడే సత్యమూర్తి ....

కాని ఈ సవ్వడికి మూలకందమైనది అపాయమే అయితే, లేచి నిల్చోడం మరింత ప్రమాదానికి మాత్రమే దారి తీస్తుంది ....

లేచి నిల్చోలేదు సరిగదా, కదిలీ మెదలడం లేదు సత్యమూర్తి ....

స్తంభీభూతమైన అతడి శరీరంలో కళ్ళు మాత్రం అప్రయత్నంగా కదిలిస్తున్నాయి.

వసారాలో ఈ చివరినుంచి ఆ చివరి వరకూ కలవళ్ళు తిరిగిన అతడి చూపులు చివరికొక మూరెడు దూరంలో ఉన్న కిటికీపైకి వచ్చి ఆగిపోయాయి

ఒక్కసారిగా శరీర ఉష్ణోగ్రత పది డిగ్రీలు తగ్గిపోయి, ఒళ్ళు మంచుగడ్డలా బిగుసుకు పోతున్నట్టుగా ఫీలయ్యాడు సత్యమూర్తి.

కిటికీ తలుపులు రెండింటిలో ఒకటి నాలుగంగుళాల మేరకు తెరుచుకుంది ....

తెరచుకున్న తలుపు దగ్గరగా ఓ ఆకారం నిల్చుని ఉన్నట్టు లీలగా కనిపిస్తోంది.

వెనువెంటనే మాటలు కూడా ప్రారంభమయ్యాయి.

"నేనే మేష్టారూ ! పంకజాన్ని !" ఆ మాటలు మట్టిలా కరడుగట్టుకపోయిన హృదయ నాళాన్ని పుష్పబాణాలతో చీల్చివేస్తున్నంత సున్నితంగా ఉన్నాయి.

సత్యమూర్తి మాట్లాడే స్థితిలో లేడు.

ఇంకా నయం ! నందనవనంలోని పారిజాతాన్నని చెప్పుకున్నావుగావు — అతడు మనసులోనే చిరచిరలాడి పోయాడు.

"కోపంగా ఉందా మేష్టారూ ?"

సత్యమూర్తికి ఒళ్ళు మండింది. అది ఓసారి తెగించేశాడు. "లేదు ఆనందంగా ఉంది" అన్నాడు.

"కాదు. ఆకలిగా ఉంది ...."

తనింతవరకూ భోజనం చేయలేదన్న సంగతి సత్యమూర్తి కందాకా స్మృతిలో లేదు. అలాగని అతని కడుపులో కొక్కులు ప్రత్యేక పోలేదు. కాని సత్యమూర్తి ఆ బాధ తనది కాదనుకున్నాడు. ప్రచ్ఛన్న యుద్ధానికి అల్టిమేటమ్ ప్రకటించి, గేటుకు తాళం బిగించి వెంకటాద్రిగారు తనను ఖైదీగా చేసిపెట్టిన యిబ్బందిలో సత్యమూర్తి తన క్షుద్బాధను సైతం విస్మరించాడు.

"మరేం భయపడకండి మేష్టారూ ! మా నాన్నగారంతే ! పెద్ద పాలేరు వరహాలుతో ఆయన మాట్లాడుతుంటే విన్నాను. మాటలన్నీ వినిపించాయి గావు. అప్పుడే యిలాంటిదేదో జరుగుతుందనుకున్నాను. పోనివ్వండి మేష్టారూ ! ఇప్పుడు మీ కొచ్చిన కష్టమేమీ లేదు. ఈ పొట్లంలో ఫలహారాలున్నాయి. ఇక్కడే చెంబులో నీళ్ళు గూడా ఉంచాను ...."

పొట్లాన్ని చేతికి తీసుకొంటూ ఉండగా సత్యమూర్తి కళ్ళల్లో నిలిచినవి కన్నీళ్ళు గావు. ఆనంద బాష్పాలు.

విశాలమైనది ప్రపంచం ఈ ప్రపంచంలో ఒక్క తల్లిని మినహాయిస్తే తను తింటున్నాడా, లేక పస్తులు పడుతున్నాడా అన్న విషయాన్ని పట్టించుకున్నవాళ్ళు లేరు. పాతికేళ్ల జీవితంలో ఈనాటికి ఈ అడవిపాలెంలో తనకోసం దురపిల్లి కరిగిపోయే హృదయం ఒకటి విరిసిన పంకజంలా ఎదురైంది. కాని యిదంతా ఓ స్వప్నంలా ఉంది సత్యమూర్తికి ! పంకజ మెక్కడ ? తనెక్కడ ? పంకజమేమో కొండ కొలనులో పూచిన పంకజమే ! తనకేమో ఈతరాదు. సాహసం లేదు

ఆలోచనల ప్రవాహం వెంట కొట్టుకపోతూ

సత్యమూర్తి మూడు మైసూరుపాకులు, మురిష్ని పకోడీలు మాయం చేసేశాడు. పంకజం మనసులా చల్లగానూ, తియ్యగానూ ఉన్న మంచినీటితో కడుపులో యింకా మిగిలివున్న ఖాళీని భర్తీ చేసేశాడు.

సరిగ్గా ఆ సమయానికి లోకంపైకి వసంతాలు చల్లుతూ పూర్వాద్రిపైన చంద్రుడు ఉదయించాడు.

సత్యమూర్తి కాళ్లను బెంచీపైకి చాపేశాడు. చేతులను క్రిందికి దిగవిడిచేశాడు. వెన్నెల్లోకి చూస్తూ వెల్లకిలా పడుకున్నాడు.

చందమామ గూడా ఒక మానవుడే అయితే అతడి మనసే వెన్నెల. యుగాలనుంచీ పెరుగుటలే గాని, తరుగుదల లేని ఆప్యాయతతో వెన్నెల లోకాన్ని కావిలించుకుంటోంది. మేడ ఎదుట వేప చెట్టు క్రిందటి వెలుగు చీకట్ల ముగ్గులకేసి చూస్తున్నాడు సత్యమూర్తి. వెలుగులో చీకటి. చీకటిలో వెలుగు. ఇంతకన్నా విడమరిచి చెప్పటానికి వీల్లేనిది సృష్టి రహస్యం! ఎక్కడి మోదం ఎక్కడి ఖేదం? మోదంలో ఖేదం. ఖేదంలో మోదం

సత్యమూర్తి తొలికోడితో మేలుకున్నాడు. ఆపాటికెప్పుడో గేటు తెరుచుకుంది. నిదరలో నుంచి విడివడిన కొన్ని క్షణాలకే సత్యమూర్తి యింటిముఖం చూచాడు. అర్ధరాత్రి వరకు కుమారుడి రాక కోసం ఎదురుతెన్నులు చూచి ఆ తరువాత కలతనిద్ర పొత్తి అప్పుడే మేలుకున్న ముసలావిడ "అదేమిట్రా సత్యం! సాయంత్రమనగా వెళ్లినవాడివి, యిప్పుడా తిరిగి రావడం!" అంటూ లేచి కూర్చుంది.

"ఏమి చేయమంటావమ్మా! పెదబాబుగారు భాగవతం చదవమని వింటూ కూర్చున్నారు. తుష్టిగా భోజనంచేసి కూచున్నామేమో, అర్ధరాత్రిదాకా తెమిలింది కాదు. ఆవేళప్పుడు యింటి కెక్కడ రాగలవని అక్కడే పడుకోమన్నారు ...." అంటూ అప్పటికప్పుడు సత్యమూర్తి తల్లి కోసం ఓ సంతృప్తికరమైన సమాధానం తయారు చేసేశాడు.

"అలాగట్రా సత్యం! పెదబాబుగారినిగురించి కిట్టనివాళ్ళు ఎన్నెన్ని రకాలుగా చెబుతారనుకున్నావు! పోనీలే. వాళ్ల పాపాన వాళ్లే పోతారు గానీ అలాగైతే పెదబాబుగారు భాగవతం చదవమన్నారన్నమాట! పాపం చేసుకున్నదాన్ని, నాకు వినే ప్రాప్తం లేకపోయింది. ఏ కథ చదివావురా సత్యం?"

సత్యమూర్తి తల్లివైపు జాలిగా చూచాడు. ఈమె పాలిటికి తెల్లనివన్నీ పాలు. అబద్ధం చెప్పి ఈమెను నమ్మించడం సులభం. అబద్ధం చెప్పక తను మరేం చేయగలడు? వెంకటాద్రిగారు తన వల్ల కినుక వహించారని తెలిస్తే ఈవిడ బెంబేలు పడిపోయి నిద్రాహారాలు మానివేయడం ఖాయం! ఇది వాస్తవం తెలిస్తే రానున్న చిక్కు. తెలియకపోతే మరింత గొప్ప చిక్కే ఎదురుగావచ్చు అరమరికలు లేకుండా ఈమె ఎప్పటిలాగే పంకజాన్ని దగ్గరకు చేరదీస్తుంది. తన నేం చేసినా, చేయకపోయినా పంకజం ముసలావిడతో సాన్నిహిత్యాన్ని మాత్రం వదులుకునేటట్లు లేదు. వీళ్లిద్దరి అనుబంధం చివరి కెక్కడికి దారి తీస్తుంది?

ఆలోచిస్తూ అరుగుపైన చతికిల పడ్డాడు సత్యమూర్తి.

*　　*　　*

జీవితాన్ని మధ్యలో తుద ముట్టించడానికి ప్రయత్నించడం ఎంతటి అక్రమమో, కథను మధ్యలో ఆపేయడానికి పూనుకోవడం గూడా అంతటి అక్రమం. జీవితంలాగే కథ కూడా ఓ ప్రవాహం లాంటిది. నీరు వర్షాలను తెలుసుకుంటూ ప్రవహించి కడకు కడలి కడుపులో లీనమైనట్టుగా కథ కూడా పరిస్థితుల ఒత్తిడి మధ్య తన దారిని తాను చూసుకుంటూ చివరకు గమ్యం చేరుకుంటుంది. తూములు గానీ, మరవలు గానీ లేకుండా ప్రవాహానికి అనకట్ట నిర్మిస్తే ఏమవుతుంది? ఎప్పుడో ఒకప్పుడు కట్టను సమూలంగా పెళ్లగించుకుని ఉరకలు పెడుతూ ప్రవాహం ముందుకు వెళ్లిపోతుంది. ఈ రహస్యం సత్యమూర్తికి తెలియదు. అందువల్లనే అతడు ప్రారంభమైన కథను మధ్యలో ఆపేయ దలచుకున్నాడు. అందుకు పునాదిగా తల్లిని స్వగ్రామానికి పంపించేశాడు.

> బ్రహ్మాండమైన నాటక ప్రదర్శనం జరుగుతున్నది. ప్రేక్షకులు నిశ్శబ్దంగా కూర్చుని చూస్తున్నారు. నాటకంలో హీరో తనకొడుకును ఎత్తుకుని, ముద్దు పెట్టుకుంటున్న దృశ్యం జరుగుతున్నది. నాటకంలో హీరో అసలు భార్య స్టేజి ఎక్కి ఇలా అంది. "మన పిల్లలను ఎప్పుడూ ముద్దుపెట్టుకోరు. పరాయిపిల్లల్ని ఎత్తుకుంటారు. మీ దగ్గరున్న జబ్బే అది." ప్రేక్షకులంతా నవ్వారు.
>
> ఆర్. నాగేశ్వరరావు (హైద్రాబాద్)

అడవిపాళెం నీళ్ళ ఒంటికి పట్టక ముసలావిడకు జబ్బు చేసినమాట నిజమే! అప్పుడప్పుడూ రాత్రుల్లో ఒళ్ళు వెచ్చగిల్లుతుండేది గూడా! ఆ మాత్రానికే లేనిపోని భయాలను ప్రోదిచేసి, స్వగ్రామంలో ఉన్న నాటువైద్యుడి ఔషధం తప్ప మరొకరి మందు ఈ జబ్బుపైన పనిచేయదని నమ్మించి, ముసలావిడను స్టేషనుకు తీసుకువెళ్లి రైలెక్కించేశాడు సత్యమూర్తి.

"ఎన్నడూ పొయ్యి ముఖం చూడని వాడివి! నీకు వంటేమి చేతనవుతుందిరా సత్యం" అంటూ రైల్లో కూర్చున్న తర్వాత గూడా వాపోయింది పార్వతమ్మ.

"అదేం బ్రహ్మవిద్య కాదులేవే అమ్మా! నీకెందుకూ, నా అవస్థ లేవో నేను పడతాను గానీ నువ్వు నీ జబ్బు సంగతి చూడు" అన్నాడు సత్యమూర్తి.

బ్రహ్మవిద్య కాదని ఒక్క మాటలో కొట్టిపారేశాడు గానీ నిజానికి పొయ్యి దగ్గర కూర్చునే తెగువ సత్యమూర్తికి లేదు. ప్రతిపూటా తింటున్న తిండికోసం మానవు లెందుకింతగా ముఖం వాచిపోయినట్టుగా కనిపిస్తారో సత్యమూర్తి కర్థం కాలేదు. తిండిపైన కసి బూనినట్టుగా అతడా రోజంతా ద్రవాహారంతోనే కాలం గడిపేశాడు. మధ్యాహ్నం మజ్జిగ త్రాగాడు. రాత్రిపూట ఓ అరపడి పాలు పుచ్చుకున్నాడు. ఉదయం నిద్ర లేచేసరికి అతని శరీరం అదివరి గాదు! లే నిల్చోమంటుంది మనస్సు. వద్దులే, కాసేపిలాగే ఉండనివ్వు—అంటుంది శరీరం!

నీరెండలో స్కూలువైపు నడుస్తుండగా సత్యమూర్తికి తన పాదాలు భూమిపైన ఆనుతున్నట్టు లేదు. ఎవరో మెడబట్టి తోయడంవల్ల అంతర్మధ్యంలో గిరికీలు కొట్టినట్టుంది. దారిలో ఒకటి రెండు సార్లు తూలి క్రింద పడిపోబోయి అతడంతలో నిలవరించుకున్నాడు.

పైకప్పు ఎగిరిపోయేటట్టుగా పిల్లలు కొంతసేపు ప్రకాశవతనం చేశారు. ఆ తరువాత పాఠం ప్రారంభమనుకుని రాగయుతాలికి తక్కు చేసినట్టుగా పలకపైన బలపంతో నగిషీపనులు చేశారు. తదనంతరం యిది పని గాదనుకుని ఒకరి నొకరు గిల్లి కజ్జాలకు రాదీసుకుని, మొటికలు వేసుకుని, గొంతులు చించుకుని, బూరుగమేళాలు తీసి యింత హంగామా జరిగినా సత్యమూర్తిలో చలనం కనిపించకపోయేసరికి ఆఖరుకు అయ్యవారికి ఆరోగ్యం బాగున్నట్టు లేదని నిర్ధారించుకున్నారు.

ఇప్పుడు సత్యమూర్తి కలవర మంతా తిండిపైన! మధ్యాహ్నం ఇంటికి వెళ్లగానే అతడు పొయ్యిని పూడదీసేశాడు. చొక్కాను తీసి వంకీకి తగిలించాడు. మాసిపోయిన పంచతో, భుజంపైన తుండుగుడ్డతో వంటవాడి వేషం ధరించాడు. వేషమైతే చక్కగా అమరింది కానీ పోర్షను తృప్తిగా రాలేదు సత్యమూర్తికి! నాలుగు కర్రపుల్లలు తీసుకొచ్చి అతడు పొయిలో పడేశాడు. ఇంత మట్టినూనె పోసి అగ్గిపుల్ల గీసి అగ్నిభట్టారకుడి ఆవాహన చేశాడు. పొయి రాజేయడమైంది. అప్పుడు పెరట్లోకి వెళ్లి పాత్రను కడిగి తీసుకొచ్చాడు. ఇప్పుడు పొయ్యి మండటంలేదు. దట్టంగా పొగమాత్రం పైకి లేస్తోంది. సత్యమూర్తి చేతిలోని పాత్రను అలాగే క్రిందికి వదిలేశాడు. మోకాళ్లతో నేలపైకి వంగి తలను తీసుకెళ్లి పొగలో ఉంచి రెండు నిమిషాలపాటు కొలిమితిత్తిలా పొయిలోపలికి గాలి సరఫరా చేశాడు. పొగలో వూపిరాడడం లేదు. తల జరువెక్కి కళ్లకు అంధత్వం సంప్రాప్తించినట్టు తోచి కణతల్ని పట్టుకుని ఈ బ్రతుకు వద్దురా బాబూ అనుకుంటూ బయటకు వచ్చేశాడు.

కానీ మానవుణ్ణి జీవితం అంచుల వరకూ

సాల్టర్ స్ప్రింగ్ బ్యాలెన్సులు
కిలో గ్రాముల లో
యూనియన్ ఏజెన్సీ.
మెట్రిక్ తూకములు మరియు
కొలతలకు లైసెన్సు డీలర్సు.
4 పులుగుండమువారి వీధి,
గుంటూరు 1.

కావలెను
టెలిగ్రాఫిస్టులుగను, సిగ్నలర్సుగను, అసిస్టెంటుస్టేషనుమాస్టర్లుగను, వైర్‌లెస్ ఆపరేటర్లుగను, టెలిఫోన్ ఆపరేటర్లుగను శిక్షణ పొందుటకు, విద్యార్థి, విద్యార్థినులు కావలయును. పూర్తివివరములకు 50 న. పై. పంపవలయును.

A. T. & W. T. College,
Pothurivarithota, Guntur-1.

పాప్యులర్ జోకర్



పాప్యులర్ జోకర్ సుపరిచితమైన వాడే. ఎందుకంటె, ప్రతి పాప్యులర్ పేకలోను వుండే యీ జోకర్ చాల ఏళ్లాయి తన స్నేహితులకు యిండ్లో, క్లబ్బులలో మరియు ప్రయాణములలో కాలక్షేపము అయేలా చూస్తున్నాడు. ప్రతి పాప్యులర్ పేక మేలురకపు బోర్డులనుండి, ముక్కలు జారేలాగున్న లినెన్ మరియు ఆకర్షణీయమైన డిజైనులలో తయారు చేయబడినది.

చేత ఒక పాప్యులర్ పేకముక్కనంత
పాప్యులర్ ఫైన్ ఆర్ట్ లిథో
వర్క్సు ప్రైవేట్ లిమిటెడ్
[illegible]

# ప్రియబాంధవి

వెన్నంటివుండే క్రూరజంతువు ఆకలి! దాని బారి వారికి గురికాకుండా, దాని ఎదుట పట్టుదలను సడలించుకోకుండా వుండడం ఎవడితరం? సత్యమూర్తికి ఒక సరిక్రొత్త ఉపాయం స్ఫురించింది బుడ్డిలో నూనె అయిపోయింది. గానీ, దిగుడులో నిరుపయోగమైన పాతపుస్తకాలు కొన్ని ఉన్నాయి సత్యమూర్తి ఒక పుస్తకం పైకి తీశాడు దాని సాయంతో మళ్లీ మంటను కల్పించాడు ఒక్కొక్క కాగితంగా పుస్తకం పూర్తయ్యే సరికి కర్రలు కూడా మండుకున్నాయి. ఇంతగా తనను ఏడిపించుకుని తిన్న తర్వాత యింక బియ్యాన్ని కడగడం కూడా ఎందుకనుకుని ముడి బియ్యాన్ని అలాగే పాత్రతో పోసి అత్తెసరు పెట్టేశాడు. ఎంత లేదన్నా ఆ బియ్యం ఖాద్యపదార్థంగా మారడానికి ఓ అరగంట పైనైనా పడుతుంది. అందాకా పొయ్యి దగ్గర పడిగాపులు పడక మొండుకని నీరసిల్లిపోయిన శరీరాన్ని మంచంపైకి చేరవేశాడు.

సత్యమూర్తి కది నిద్ర పట్టదగిన సమయం కాదు. శరీరంతోబాటు మనసు కూడా శోషిల్లిపోయిన అవస్థతో గాలి తగ్గిపోయిన తోలు బొమ్మలా అతడు మంచంపైన పడివుండి పోయాడు. పడివుండగా పాత్రలోని బియ్యం వివిధ పరిణామాలకు లోనై చివరకు చిమిడిపోయి భిన్నత్వంలో ఏకత్వాన్ని నిరూపించడాని కన్నట్టు ఒకే ముద్దగా మారిపోయింది.

ప్రొద్దు పడమటికి తిరిగిన ఆవేళప్పుడు కూరనీ, చారనీ ప్రలోభాలు పెట్టుకో దలుచుకో లేదు. సత్యమూర్తి. ఎలాగూ మరిగలో ఉప్పు రాళ్లున్నాయి గనుక, పుల్లగా మజ్జిగ నీళ్ళు దొరికితే చాలు ననుకున్నాడు. చెంబు చేతికి తీసుకుని తలుపు చేరగిల వేసుకుని నిప్పులు క్రక్కుతున్న ఎండలో వూరిపైన పడ్డాడు.

తిరిగి వచ్చేసరికి సత్యమూర్తికి నాలుగు కాలాల పాటు మనోఫలకంపైన స్థిరంగా నిలిచిపోగల దృశ్యం ఒకటి కనిపించింది. ఆకటిబాధ మానవుడి కొక్కడికే మాత్రం పరిమితం కాదు. అది ఎనుబదినాలుగు లక్షల జీవరాసులకూ ఉన్న బాధ! మనుష్యు లెవ్వరూ లేకపోవడం కనిపెట్టి, తలుపు తోసుకుని ఓ శునకరాజం గృహప్రవేశం చేసింది. కళ్లకు విందుగా వండిపెట్టిన అన్నం కనిపించిందేమో, ముఖాన్ని పాత్రలోకి దూర్చింది. దుర దృష్టవంతుడి విషయంలో చేతి కందిన కబళం నోటి కందదని చెబుతారు. కానీ నోటి కందిన కబళం గొంతుక వెంట దిగజారకపోవడం ఎంతటి దురదృష్టం? కుక్క విషయంలో అదే జరిగింది. దాని తల పాత్రమూతిలో బిగుసుకు పోయింది.

ఒళ్లెరుగని కోపంతో ఉగ్రుడైపోయాడు సత్యమూర్తి. ఆరిపోయిన కొరివికట్టె తీసుకుని కుక్క వీపుపైన రెండు దెబ్బలు అంటించాడు. బెదరి, దిక్కులు తెలియక, యిల్లంతటా కలియ తిరిగి చివరి కెలాగో బయటపడి అక్కడో [illegible]

[illegible] ప్రాయంగా ఉంది. కోపం పటాపంచలై పోగా సత్యమూర్తి క్షణంలో ఖిన్నుడై పోయాడు. జీవితం ఎంతటి దుర్భరమో, మరెంతగా దుస్సహమో తెలియజేయడానికోసం భగవంతుడీ కుక్క నిక్కడికి పంపాడేమో! మరికొంతసే పిలాగే చిత్రహింస కొనసాగితే విలవిల తన్నుకుని కుక్క పరలోకానికి పయనం గడుతుందేమో!

పరుగెత్తి నాలుగంగల్లో కుక్కను సమీపించాడు, సత్యమూర్తి. ఒక చేతితో కుక్కను తోక పట్టుకుని, మరొక చేతితో పాత్రను పూడ లాగేశాడు. చావు తప్పి కన్ను లొట్ట బోయినట్టుగా లబోదిబోమని అరుస్తూ కుక్క అదే పరుగుగా పారిపోతోంది.

పరుగెడుతున్న కుక్కవైపు చూస్తున్నాడు సత్యమూర్తి. చూస్తుండగా వెంకటాద్రిగారి మేడకు వెనుకవైపున ప్రాకారానికి కీవల ప్రహరీ తలుపు దగ్గర నిల్చుని తనవైపే చూస్తున్న పంకజం కనిపించిం దతనికి! ఆ క్షణాన సత్యమూర్తిలో చెలరేగిన భావోద్విగ్నత వర్ణనాతీతం! పంకజం గనుక చేతికి దొరికితే అత డీ చెంపకూ, ఆ చెంపకూ నాలు గంటించా లనుకున్నాడు. ఈమెగారి పుణ్యమా అని తాను తల్లిని స్వగ్రామానికి పంపి, యిలాంటి దురవస్థకు లోనయ్యాడు. మరైతే ఈవిడేమో హాయిగా భోజనంచేసి, చల్లటి నీడలో నిల్చుని ఎవరి కర్మ కెవరిది పూచీ అన్నట్టు వినో దాన్ని తిలకిస్తోంది.

"ఛాఛా! ఏం మనుష్యులు!"—అనుకున్నాడు సత్యమూర్తి. అనుకుంటూ చరచరా ఇంటి లోపలికి వెళ్లి అలకపాన్పు వేసిన రాజుగారి చిన్నభార్యలా మంచంపైన ముడుచుకున్నాడు.

లోపల బడబాగ్నిలాంటి ఆకలి. బయట ప్రశాంతసాగరం లాంటి నిశ్శబ్దం. ఒకటి రెండు గడియలసేపు అలాగే గడిచిపోయింది.

ఆ తరువాత మెల్లగా తలుపు తెరుచున్నట్టు, ఎవరిదో పదధ్వని చేరువవుతూ వచ్చినట్టు, ఎవరో మంచంపైకి వంగి 'బాబుగారూ!' అని పిలుస్తున్నట్టు సత్యమూర్తికి స్వప్న సదృశంగా భాసించింది

అందుకని ప్రయత్నం చేసినమీదట అతని కనురెప్పలు కొంచెంగా విచ్చుకున్నాయి.

"భోజనం చేద్దురు గాని లేవండి బాబూ!"

సత్యమూర్తి దిగాలున లేచి కూర్చున్నాడు నిజమే! కలగాదు. ఈవిడ వెంకటాద్రిగారింట్లో పని తంగమ్మ. కారియర్‌లో భోజనం [illegible] తీసుకొచ్చింది.

ఎవరు పంపారు? ఎందుకు పంపారు?— మున్నగు తొప్పదంటు ప్రశ్నలు సత్యమూర్తి మదిలో మెదలడం లేదు. ఎవరు పంపితే నేమి? ఎందుకు పంపితే నేమి? ఇది భోజనం! మట్టి బొమ్మలాంటి మానవుడికి మహోత్తేజాన్ని సమకూర్చే భోజనం యిది మారు మాట లేకుండా సత్యమూర్తి భోజనంపైన కలియబడ్డాడు

తినింది తినగా కారియర్‌లో యింకా భోజనం మిగిలిపోయింది. అలాగైతే యీ కారియర్ భోజనం తనకు రెండు పూటలకు సరిపోతుం దన్నమాట! ప్రతిరోజూ యిలాగే ఎవరైనా భోజనం పంపితే బాగుండు ననుకున్నాడు సత్యమూర్తి.

(68-వ పేజీ చూడండి)

# ప్రియబాంధవి

(14 వ పేజీ తరువాయి)

—శిలాగ్రైనా సత్యమూర్తి సిద్ధ సంకల్పుడు! అడివిపాలెంలో ఉన్నంతకాలం అతడు వేయి కాళ్ళు కావలసిన అవసరం లేకపోయింది. కానైతే ఆ తరువాత అతడు అడివిపాలెంలో ఉన్నదంతా పట్టుమని నెల రోజులు. మూడు మాసాల క్రితం ప్రారంభమైన కథ ఈ నెల రోజుల్లోనే పతాక స్థాయికి చేరుకుంది.

* * *

మనసుకు రెక్కలు గట్టుకుని ఆకాశవీథుల్లో విహరించే వివశత్వానికి, సత్యమూర్తికి చాలా దూరం. అతడు లేమిలో పుట్టి లేమిలో పెరిగాడు. అతని దృష్టిలో జీవితం పూలపాన్పు గాదు. క్లేశాలకు ఆలవాలమైన దూరప్రయాణం. చదువు, ఉద్యోగం, వివాహం, సంసారం లాంటివి ఆ ప్రయాణంలోని మజిలీలు. ఒక్కొక్క మజిలీ లోనూ ఆగిపోయినట్టు కనిపించి, జీవితం మళ్ళీ ముందుకు సాగిపోతుంటుందని సత్యమూర్తి తలపోశాడు.


ఎప్పుడు విన్నాడో సరిగ్గా జ్ఞాపకంలేదు గానీ, పదునెనిమిదేళ్ళ క్రిందటే సత్యమూర్తి 'ప్రేమ' అన్న మాటను విన్నాడు. సత్యమూర్తి శబ్దకోశంలోకి ఆ మాట దారితప్పిన బాటసారిలా వచ్చి పడింది. ఆ పిమ్మట పుస్తకాల్లోనూ, సినిమాల్లోనూ ఆ మాటకు సంబంధించిన రకరకాల టీకా టిప్పణులను గూడా అతడు విన్నాడు. ఇంతగా విన్నా అది జీవితానికి అవసరమైన హంగని భావించలేకపోయాడు సత్యమూర్తి. ఒకప్పుడు అది శ్రీమంతుల విలాసాల్లో ఒక్కటేమో అనుకున్నాడు. మరొకప్పుడు అదొకవిధమైన మనోవికారమైతే కావచ్చు ననుకున్నాడు. వేరొకప్పుడు గురువుచేత విశదీకరింపబడనిదే అవగతం గాని గహనమైన విషయాల్లో అదొక్కటి కాబోలు ననుకున్నాడు. కానీ పంకజం కనిపించిన తరువాత సత్యమూర్తి మొదటి రెండు అభిప్రాయాలనూ ఉపసంహరించుకున్నాడు. మూడో అభిప్రాయాన్ని బలపరుచుకున్నాడు.

మాటలతో గాక మనసుతో, హావభావాలతో గాక హృదయంతో తనకు ప్రేమ పాఠాలు బోధించడానికోసం నియమితురాలైన గురువులా సత్యమూర్తికి సాక్షాత్కరించింది పంకజం!

లేత ఎడదను అమృతంగా కరిగించి తన జీవితపు మరుభూములను సారవంతం చేయడానికి ఉద్యుక్తమవుతున్న పంకజం మనస్తత్వాన్ని మరేమని అర్థం చేసుకోగలడు సత్యమూర్తి! ప్రేమ ప్రతిఫలం కోరదని చెబుతారు. ఈ నిర్భాగ్యుడిలో నుంచి పంకజం ఆశించగలిగిన ప్రతిఫలం ఏముంది గనుక! ప్రేమ గ్రుడ్డిదంటారు. కాకపోతే తన ప్రయోజకత్వం ఏపాటిదో ,వూహించుకోలేనంతటి లోకజ్ఞానం లేనిదా పంకజం! కావచ్చు. ఇది ప్రేమైతే కావచ్చు కాని ఈ బలహీనతను ఆధారంగా ఉంచుకుని తాను పంకజం కళ్ళలో కారం చల్లేడు! తన తాహతేమిటో తనకు తెలుసు. పంకజం తనను మోహిస్తున్నా [illegible] అని తెలుసు. [illegible]

26. సం॥ల అనుభవము. ఆపరేషన్ కాదు
వరిబీజము (బుడ్డ) వ్యాధులకు పత్యము బాధలేని
నమ్మకమైన చికిత్స
రే అండ్ కో., (రిజిష్టర్డు)
హెడ్డాఫీసు: గౌలిగుడా. హైదరాబాద్
బ్రాంచి: గాంధీనగరం, తాలూకా ఆఫీసు ఎదుట. విజయవాడ-2.

PAKCO ప్యాక్కో స్లో-స్పీడ్, కోల్డు స్టార్టింగ్ క్రూడ్ ఆయిల్ ఇంజనులు
—: ప్రత్యేక లక్షణములు :—
* పనిచేయ ప్రారంభించుట తేలిక
* తక్కువ ఇంధన ఖర్చు
* క్రమమైన నడక
* గట్టిమైన నిర్మాణం
* ఎక్కువ మన్నిక
* అద్భుతంగా పనిచేయును
* బాష్ ఫ్యూయల్, ఇంజన్ పరికరములు



మద్రాసు, ఆంధ్ర, కర్ణాటక, కేరళ రాష్ట్రములకు ఏజెంట్లు:
Grams: LAMP K. S. SHIVJI & CO, (Estd 1903)
Phone:8617 పోస్టుబాక్సు నెం. 8, 178-79 బ్రాడ్వే, మద్రాసు-1



రీటా మీ కేశ సమస్యలను తీర్చును
అతి త్వరలో
కురుల్లను బలపరచుటయే గాక, మనోహరమైన నిడుపాటి వల్లని శిరోజములను పెంపొందించును. దీనిలో చేర్చిన ఔషధి వంట తీవల్ల కేశములు ఊడిపోకుండగను, చుండ్రు లేకుండగను, నెరవకుండగను రీటా కాపాడగలదు.
రీటాను కొబ్బరినూనెలోగాని, మంచినూనెలో గాని కలిపి నిత్యం వాడండి. తప్పకుండా మీ కేశములు నల్లబడతాయి. దీనిని మీరు వాడి, మీ స్నేహితులకు కూడ సిఫార్సు చేయండి.



రీటా
అందమైన కేశ సంపదకు
రీటా కంపెనీ,
మద్రాసు-1

ప్పుడు, అర్థించకపోయినా మేఘాలు వర్షాలను దిమ్మరించినప్పుడు, ప్రార్థేయపడకపోయినా వెయ్యి రకాల పువ్వులు మధుర సౌరభాన్ని మోసి తెచ్చి మలయపవనం మనసుకు ఉల్లాసం కలిగించి నప్పుడు ఆమె పేరును కృతజ్ఞతాభరంతో సంస్మరించుకో గలడు. కానీ తాను పంకజాన్ని ప్రేమించ లేడు.

జిజ్ఞాస ప్రారంభం కాకూడదు గానీ, ప్రారంభమైన తర్వాత దానికి సహస్రముఖాలు—తాను పంకజాన్ని ప్రేమించబోవడం లేదనుకున్నాడు. మనసు వెయ్యి అంతస్థుల మేడలాంటిదైతే అందులోని ఒకానొక పై అంతస్థులో జరిగిన నిర్ణయం యిది. కానీ అట్టడుగు అంతస్థులో ఏర్పడి ఉన్న నిర్ణయం మాటేమిటి! నిద్రలేచిన మరుక్షణం తన తలపులు ప్రసరించే దెవరి మీదకి? కళ్ళు మూసుకుంటే చాలు, తన మనోవీథిలో ఆనందాల సెలయేర్లుగా పొర్లిపోయే చిరునవ్వు లెవరివి? ఇటీవలి దినాల్లో తాను పంతకం పెట్టబోయి 'పంకజం' అని వ్రాసిం దెన్నిసార్లు? అంతెందుకు! తనలోని 'తాను' క్రమ క్రమంగా హరించిపోతుండగా ఆ ఖాళీ అంతటా పంకజమే నిండిపోతోంది. మరి కొంతకాలానికి 'తాను' పూర్తిగా మిగలడేమో! ముల్లోకాలూ పరివ్యాప్తమైన త్రివిక్రమ స్వరూపంలా తన మానసాకాశమంతటా పంకజమే అలముకుంటుందేమో! ప్రేమించలేదని ఆత్మవంచనకు పూనుకుంటున్నా డేమిటి? అయ్యో తాను పంకజాన్ని ప్రేమించాడు.

కానీ ఏమాట కామాటే చెప్పుకోడం న్యాయం. సత్యమూర్తి నిర్దోషి. పగను గానీ, ప్రణయాన్ని గానీ కోరికోరి అతడు తన జీవితంలోకి తెచ్చుకోలేదు. అతనితో నిమిత్తం లేకుండా, వాటంతటవే అతని జీవితంలోకి దారి చేసుకున్నాయి.

ఓ రోజు సాయంత్రం పసలకుర్రాణ్ణి వెంటబెట్టుకుని దగ్గర్లోనే ఉన్న మామిడితోటలోకి వెళ్ళి మల్లెపువ్వులు కోసి తెచ్చుకుంటూ ఉంది పంకజం. బడితోటకోసం పడుకు త్వ్వుతున్న సత్యమూర్తి ఆమెకేసి చూచాడు. ఎప్పుడూ లేంది, ఏదో దిగులు ఆమె ముఖంలో పొడుతోంది. మంచినీళ్ళ చెరువులాంటి గుండెలో గులకరాయి పడ్డట్లయి "అదేమిటి పంకజం! అదోరకంగా ఉన్నావు?" అన్నాడు సత్యమూర్తి.

"ఎలా ఉన్నాను మేష్టారూ! ఎలా ఉండినా మీకేం నష్టం?" అంటూ కుర్రాళ్ళ చూడకుండా నాలుగు మల్లెపువ్వులు అతడి దోసిట్లో వేసి మూసిపెట్టి పసిమి వన్నెలు వెదజల్లుతున్న సూర్యకాంతిలో బరువుగా అడుగులు వేసుకుంటూ వడిచిపోయింది పంకజం.

కుర్రాళ్లను యింటికివెళ్లిపొమ్మని సూర్యుడస్తమించిన తరువాత గూడా కుర్చీలోనే కూర్చుండిపోయాడు సత్యమూర్తి. బయటి చీకట్లతోబాటు, అతని మనసులో ఆలోచనలు ముసురు కుంటున్నాయి. పంకజం తరువాత ఒక్క వంటావిడ తప్పితే ఆ యింట్లో ఆడవాళ్లెవ్వరూ లేరు. ఎందుకు లేరు? ఏమయ్యారు? అక్కున చేర్చుకుని, అంతరంగాన్ని విప్పిచెప్పి, అదలించడాని కెవ్వరూ లేని ఆ యింట్లో పంకజాని

# ప్రియబాంధవి

కెలా ప్రొద్దు పోతోంది? ఆమెకు పెళ్లి చేయాలన్న సదుద్దేశం వెంకటాద్రిగారి కింకా ఎందుకు కలుగలేదు?

ఆరోజు రాత్రి కారియర్ తీసుకెళ్లడాని కోసం వచ్చిన రంగమ్మ ద్వారా సత్యమూర్తి సందేహాలకు సమాధానాలు లభించాయి. పంకజానికి చిన్నప్పుడే తల్లి చనిపోయింది. వెంకటాద్రిగారు మళ్లీ పెళ్లి చేసుకున్నారు. పంకజం పిన్నమ్మ పల్లె రాచపోకిళ్ళ. బజార్లకూ, సినిమాలకూ నోచుకోలేని అడవిపాళెం బ్రతుకు ఆమెను తనలో యిముడ్చుకోలేక పోయింది. ఆమెకోసం వెంకటాద్రిగారు పట్టణంలో ఒక కాపురం పెట్టక తప్పలేదు.. ఆమె పిల్లలకోడి! ఆ పిల్లలు మూసిన ముత్యాలు, పాసిన పగడాలు. ఏళ్ళు నెత్తికొస్తున్నకొద్దీ అతి గారాభం చేస్తూ వాళ్ళు కోరగానే కొండమీద కోతుల్ని పట్టి తెప్పించడం మినహా, ఆమెకు మిగిలిన ప్రపంచం సంగతి కాబట్టదు. కానీ వేసవిలో పూటకి వెళ్లినట్లు, అడవిపాళానికి వచ్చి మకాం వేసినప్పుడల్లా ఆమె పంకజాన్ని అత్తగారిలా ఆరడి పెట్టి, ఉత్తమ గృహిణిగా తరిబీదు యివ్వదలుచుకోడంలో అంతర్యం లేకపోలేదు. ఆమెగారికో తమ్ముడున్నాడు. కారణం ఏదైతేనేమి ముప్పై మూడేళ్ల వయసొచ్చినా అతడి కింకా పెళ్లి కాలేదు చిగుళ్ళు బాగా కనిపించేటట్లు పైకి లేచిన పెదవుల మధ్య బంగారపు పన్నుతో పహ అతడు పళ్లికిలిస్తే, జడుసుకుంటుంది పంకజం. ఈ భీత హరిణాన్ని తీసుకెళ్లి ఆ కుమార రాజాకు కట్టబెట్టాలన్నది పిన్నమ్మగారి ప్రయత్నం.

"అదైనా బిడ్డ బ్రతికి బాగుపడాలనిగాదు బాబూ! పిన్నమ్మగారికి తల్లి మూలంగా వచ్చిన



"ఇల్లు గడపటంతప్ప మీరు మహోదేస్తున్న దేమిటి!"

పొలాలేవో ఉన్నాయి. తమ్ముడికి పిల్లనిస్తే, ఆ వున్నదేదో ఉమ్మడి సొత్తుగా ఉండిపోతుందని! అక్కడ అమ్మగారు తలపెట్టారేమో, ఇక్కడ అయ్యగారు కూడా అమ్మాయికి పెళ్లి చేసేయాలన్న కలవరంలో పడ్డారు...."

రంగమ్మ వెళ్లిపోయింది.

సత్యమూర్తి కారోజు రాత్రి యించుమించు జాగరణగానే గడిచిపోయింది.

రోజులు గూడా గడిచిపోసాగాయి. ఉదయం పది పదకొండు గంటలప్పుడు కడవ చంకన పెట్టుకుని రంగమ్మ మంచినీళ్లకోసం బయల్దేరుతుంది. ఆ కడవలో కారియర్ ఉంటుందని ఎవరికి తెలుస్తుంది? సత్యమూర్తి రెండు పూటలా భోజనం చేస్తున్నాడు. ఇప్పు డతనికి భోజనం ఒక సమస్య గాదు. అసలు బ్రతుకే ఒక సమస్యగా రూపొందగా, ఆ జటిల సమస్య ఎదుట చేష్టలు దక్కి నిల్చున్న కింకర్తవ్యతా విమూఢుడు సత్యమూర్తి! అతడికోసం కాలం ఎందుకు ఆగుతుంది?

ఓరోజు హటాత్తుగా ప్రశ్నించింది పంకజం—"అమ్మ నెప్పుడు తీసుకొస్తారు?" అని.

గొంతుకలో వెలగకాయ పడినట్లయింది సత్యమూర్తికి! తల్లిని తీసుకరాబోవడం లేదు సరిగదా, ఎప్పుడో ఒకప్పుడు తను గూడా అడవిపాళెం నుంచి పలాయన మంత్రం పఠించవలసి రావచ్చు.

ఉన్నట్టుండి తను మాయమైపోతే ఏమనుకుంటుంది పంకజం?

వేరొకసారి "నన్నొకసారి మీ వూరికి తీసుకెళ్తారా మేష్టారూ" అంది పంకజం.

సత్యమూర్తి తలక్రిందులైపోయాడు. అయినా అంతలో తమాయించుకొని పంకజం తమాషకడిగిందేమోనని సరిపెట్టుకుని తను గూడా తమాషగానే బదులిచ్చాడు—

"దానికేం పంకజం! ఇప్పుడు బయల్దేరినా తీసుకెళ్ళడానికి సిద్ధమే!"

పంకజానికి నమ్మకంలేదు! 'నిజంగానా?' అని ప్రశ్నిస్తున్న చిలిపి కళ్ళతో ఆమె సత్యమూర్తికేసి చూస్తోంది.

తన దౌర్బల్యాన్ని తలచుకుని కించపడిపోతూ తలవంచుకున్నాడు సత్యమూర్తి.


ఎండకాలంలో ఏటి యిసుక దిబ్బల మధ్య ఆగలేక, వేగంగా సాగలేక మెల్లగా కదులుతున్న నీటి పాయలా, కాలం మందగమనాన్ని సాధన చేస్తోంది.

ఇలా వుండగా ఆ రోజు రానే వచ్చింది.

ఆ రోజు! అదే కథలో చివరి రోజు!

మామూలు మేరకు మధ్యాహ్నం బడివదలిపెట్టి యింటికి తిరిగి వచ్చాడు సత్యమూర్తి. నిర్దిష్టమైన రహస్య స్థలంలో కారియర్ కనిపించలేదు. ఈపాటి కెప్పుడో రావలసింది కారియరు. ఈరోజు అదిగైర్ హాజరు కావడానికి కారణమేమై వుంటుందో సత్యమూర్తికి బోధపడలేదు.


తల్లి స్వగ్రామానికి వెళ్ళిన రోజున సత్యమూర్తి ద్రవాహారమైనా పుచ్చుకున్నాడు. తిండీ జబీ లేదు. ఆకలి మాట దేవుడెరుగు, ఏదో అమంగళాన్ని శంకించాడు సత్యమూర్తి. వెల రోజుల



ఆంధ్రప్రదేశ్ కు ఏజంట్లు సీతారామ జనరల్ స్టోర్సు ఏజన్సీస్, విజయవాడ సికిందరాబాదు



## నవ సుమ సమ సౌందర్యం




వసంత నవ కుసుమంబులు మందయాన అందానికి సుందర కానుక. వీగ దురిమిన మధుర సువాసిత విరులు మరులు గొలిపే మగువ సొబగును యినుమడింపవే !

వసంత నవసుమ సమ పరిమళం-హిమ పూరిత కుందసదృశ నిర్మలం - లక్మె టాల్కమ్ పౌడర్ అల దివదా మేనెల్లా పర్వశోభితం ! స్నానానంతరం లక్మె టాల్కమ్ పౌడర్ శరీరమంతటా రాసు కొని రోజల్లా చల్లగాను ఉత్సాహంతో హాయిగాను ఉండగలరు.

సౌందర్యకర హిమబిందువు

# లక్మె

లక్మె ఒక టాటా ప్రోత్పాదితము

LKV-11T-TEL


రివాజుకు విరుద్ధంగా ఈనాడు భోజనం రాలేదంటే యిందుకు బలవత్తరమైన కారణం వుండకపోదు.

ఏమిటది? ఏమై వుంటుంది?

పరిపరి విధాలుగా అల్లుకపోతున్నాయి సత్యమూర్తి వూహాలు సాయంత్రమవుతున్నకొద్దీ ఎండలు చల్లబడిపోయాయిగానీ వేడెక్కిపోయిన సత్యమూర్తి బుర్ర మాత్రం అత్యధిక ఉష్ణమానాన్ని ప్రకటిస్తున్న జ్వరమాపకంలా అలాగే వుండిపోయింది తల నొప్పితో కణతలు బద్దలై పోతున్నాయి అంతరాంతరాల్లో అవ్యక్తంగా వుంది ఒక్కుమ్మడిగా వెలికివచ్చి మానవుణ్ణి చుట్టుముట్టే భయం ఎలాంటిది? అది ఆశ్రయంలేని చోట కుంభీపాతంగా కురిసే జడివానలా మనిషికి దిక్కులు దోచనివ్వదు. అది కిటికీలులేని యిరుకైన గదిలో ముమ్మరంగా వ్యాపిస్తున్న మంత పొగలా వూపిరాడనివ్వదు

ప్రొద్దుపోయి చీకటి పడింది. గాలికి దీపం ఆరిపోకుండా తలుపు బిగించి, ముసుగు బిగదన్నుకుని దీపజ్వాలలోకి దూకుతున్న శలభంకేసి చూస్తున్న సత్యమూర్తి తలుపు నెవరో తడుతున్నట్టు తోచి తృళ్ళిపడ్డాడు తలుపు తీస్తుండగా అతడి చేతులు కంపించాయి.

ఘోరంగా తపస్సు చేసిన తర్వాతగానీ యిష్టదైవం ప్రత్యక్షంగాదు!

"ఏం జరిగింది పంకజం? ఇప్పుడొచ్చావేమిటి? రంగమ్మ ఏమైంది?" ప్రశ్నలు కురిపించాడు సత్యమూర్తి.

"చెబుతానుగానీ మీరు మొదట భోజనం చేయండి మేష్టారూ" అంది పంకజం

"చెప్పు పంకజం! నాకు మతి పోతోంది నా మట్టుకు నేనేమైనా నాకు చింతలేదు. నేను నిన్ను గూడా వూబిలోకి లాగుతున్నట్టున్నాను చెప్పవా పంకజం! ఏం జరిగింది?"

"మీరు భోజనం చేయరా మేష్టారూ?"

మంకుపట్టు పట్టుకున్న కుర్రవాడిలా సత్యమూర్తి పంకజం మాటను పాటించాడు ఆవురావురంటున్న ఆకలి యెదుట కారియర్ గిన్నెలు ఖాళీ అయిపోతున్నాయి.

"రంగమ్మ వెళ్ళిపోయింది మేష్టారూ! పనిలో నుంచీ పొమ్మనేశారు నాన్నగారి మనసులో ఏముందో తెలియదు. తెల్లవారగానే రమ్మన్నారు. ఈరోజునుంచీ పని చాలించుకోమన్నారు నన్ను కన్నతల్లిలా చూచుకునేది మేష్టారూ! ఆవిడ గూడా వెళ్ళిపోయింది" సత్యమూర్తికి కన్నీళ్ళు కనిపించకుండా నేలవైపు చూస్తోంది పంకజం.

"అలాగైతే నువ్విప్పు డెందుకొచ్చావు పంకజం? ఇలా జరుగుతోందని మీ నాన్నగారు పసిగడ్తే కొట్టేశారేమో!" భయకంపిత స్వరం సత్యమూర్తిది

"మీరేమైనా ఋషీశ్వరులా మేష్టారూ, మీకు ఆకలి వేయదూ?"

ఆక్షణాన సత్యమూర్తికి కనిపించిందేమిటి? పంకజం సజలనయనాల్లో తళతళలాడుతున్న అమాయకత్వం. అదేం చేసింది? తెచ్చికోలు సంస్కారాలను పుటుక్కున త్రెంపి సత్యమూర్తికి ఒక్క నిమిషంపాటు అచ్చమైన మానవత్వాన్ని ప్రసాదించింది. సత్యమూర్తికి తాను

కోపనం చేస్తున్న సంగతి గుర్తులోలేదు అతడు రెండు చేతులతోనూ పంకజాన్ని దగ్గరకు తీసుకుని "ఎలా సాధ్యమవుతుంది పంకజం? ఎలా వదులుకోగలను నిన్ను! ఎవరివి నువ్వు! ఎన్ని పూర్వజన్మల అనుబంధానివి నువ్వు" అంటూ గాఢంగా గుండెలకు హత్తుకున్నాడు

అయిదునిమిషాలవరకూ సత్యమూర్తి ఒడిలో నుంచి లేవాలన్న స్పృహలేదు పంకజానికి

దూరాన ఎక్కడో ఓ గుడ్లగూబ ప్రశాంత వాతావరణంపైన నిప్పులుమిసినట్లుగా ఘూకారం చేస్తోంది

తటాలున లేచికూర్చుంది పంకజం "నాకెందుకో భయంగావుంది మేష్టారూ! ఏం జరుగుతుందో చెప్పలేను అంతా అయోమయంగా వుంది. మీరు జాగ్రత్తగా వుంటారా మేష్టారూ?" హెచ్చరిస్తూ లేచి నిల్చుని రెండడుగులువేసి ద్వారంగుండా అవలికి చూచింది పంకజం చూస్తున్న పంకజం ముఖంలో ఓ భయపిచిక రివ్వున నుళ్ళు తిరిగింది "చూచారా మేష్టారూ! మేడపైన దీపం వెలుగుతోంది నేను వచ్చినప్పుడు దీపంలేదు నాన్నగారు నిద్రపోయివుంటారనుకున్నాను జాగ్రత్తగా వుంటారుగదూ" చీకటిలో అదృశ్యమైపోయింది పంకజం.

తలుపు మూసి గడియ వేసుకుంటే ఆపదలు దరిజేరవన్న నమ్మకమేమీలేదు అయినా సత్యమూర్తి గడియ వేసుకున్నాడు పడుకున్నంత మాత్రాన నిద్ర పట్టదని సత్యమూర్తికి తెలుసు అయినా పడుకున్నాడు ఉండి ఉండీ పంకజం హెచ్చరిక అతడి చెవుల్లో ప్రతిధ్వనిస్తోంది అపాయం ఎలా వుంటుంది? ఏవిధంగా వస్తుంది? ఏం చేస్తుంది ప్రశ్నల సంఖ్య పరిమితమేగానీ జవాబులు మాత్రం అసంఖ్యాకంగా స్ఫురిస్తున్నాయి

కాళరాత్రి తలవిరబోసుకున్న జడల దయ్యంలా పుడమితల్లి గుండెలపైన కూర్చుంది ఊరవతలి మోదుగ చెట్ల దిబ్బల్లోనుంచీ గుంట నక్క లరుస్తున్నాయి సత్యమూర్తి పాలిటికి పంకజం వెళ్ళిపోయిన తర్వాత కొన్ని యుగాలు గడచిపోయినట్లున్నాయి. చూరుల సందుల్లోనుంచీ చలి గాలి వీస్తోంది. అర్ధరాత్రి తరువాతగానీ చలిగాలి ప్రారంభంగాదు. ఐతే మూడో జాము జరుగుతోందన్నమాట!

విషభుజంగాలు సంచరించేచోట నడుస్తున్న మనిషికి ప్రతి ఎండుటాకుల కదిలికా కంపరం కలిగించడం సహజమే! సత్యమూర్తి లేచి కూర్చున్నాడు సవ్వడి స్పష్టంగా వినిపిస్తోంది భ్రమనుకోడానికి వీల్లేదు నీరవనిశీధాన్ని చీల్చుకుంటూ పాదరక్షలు టక టకలాడిన చప్పుడు .

చివరకు అనుకున్నంతా అయింది అపాయం తానే వచ్చింది తలుపు తట్టనే తట్టింది.

సత్యమూర్తి తలుపు తెరిచేశాడు

ఒకదానివెనుక ఒకటిగా రెండు మానవాకారాలు చీకటిలో రేఖామాత్రంగా కనిపిస్తున్నాయి.

పోల్చుకోడంలో ఒకటి రెండు క్షణాలు గడిచిపోయాయి

ఎట్టయెదుట నిల్చున్న వ్యక్తి పెద్ద పాలేరు నరసింహులు అతడి వెనుక సాక్షాత్తుగా వెంకటాద్రిగారు!

"బయటికి తన్నుకురా నరసింహులూ!"





# పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో మీకు జరుగబోవునదిన్నీ, మీ సరియైన దర్శనమునుగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్ను వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీలగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము పొందలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రమే వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt DevDutt Shastri, Raj Jyotishi (WP-18) Jullundur City




అతి త్వరగా

'స్టార్ట్'

అగుటకు

ఎల్లప్పుడూ సిద్ధం

మీరు 'సెల్ఫ్ స్టార్టర్'ను యెన్నిమార్లు ఉపయోగించినా కూడా, మీరు వాడే సిల్వర్ ఎక్సైడ్ యొల్లప్పుడు బాగుగా [illegible]గుతుంది. మీ సిల్వర్ ఎక్సైడ్ బ్యాటరీ యొక్క దీర్ఘకాలం ఉపయోగించేట్లుగా అధిక కాలము మనగల ప్రత్యేక మైక్రోపోరస్ ప్లాస్టిక్ పోర్విక్ సెపరేటర్లు, త్వరగా అరగని సిబి 95 అలాయ్ ప్లేట్లు కలిసి తయారైంది

ఇకా విశేషమేమంటే—

కాగితపు నిలువగాని, అఘాతాల తట్టుకోగల బలమైన రబ్బరు కంటెయినరుగలదు.

అడిగి తీసికోండి

సిల్వర్

ఎక్సైడ్




హ్యాండిల్ అక్కర లేదు తుప్పు పట్టిపోతూంటుంది.

EBS 35

క్లోరైడ్ & ఎక్సైడ్ బ్యాటరీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

మద్రాసు, ఆంధ్ర, కేరళ, మైసూరు రాష్ట్రాలకు ప్రధాన ఏజంట్లు: జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు-2.

బ్రాంచీలు: కోయంబత్తూరు బెంగుళూరు, సికింద్రాబాదు

# ప్రియ బాంధవి

కర్కశమైన ఆజ్ఞను నరసింహులు పునరుద్ఘాటించవలసిన అవసరం లేకపోయింది. సత్యమూర్తి మంత్రంలా బయటికి వచ్చేశాడు.

"ఏం చేసినా పాపం లేదతన్ని! ఏం చేసినా ఈ అడవిలో అడిగేవాళ్ళు లేరు. ఏం చేద్దామంటావు నరసింహులూ?"

"పెద్దలకైన బ్రహ్మాస్త్రమా బాబూ?"

వెంకటాద్రిగారు నిర్ణయానికి రావడానికి రెండు నిముషాలు తీసుకున్నారు. "ఇప్పుడు బయల్దేరితే రైలందుతుంది గదూ?"

"అంతకేంబాబూ! మళ్ళీ కోడి కూయడమూ, రైలు స్టేషనులోకి రావడమూ ఒక్కసారే!"

ప్రాకారానికి వాయవ్య భాగానవున్న పాకవైపు చూస్తూ "నరసింహులూ! బండి నిక్కడికి తీసుకురా" అన్నారు వెంకటాద్రిగారు.

యజమాని ఇంగితాన్ని ఇట్టే గ్రహించుకున్నాడు నరసింహులు. నిముషాల్లో బండిని తీసుకొచ్చి పూరింటి ముందు నిలిపాడు.

"సామానులిచ్చి బండిలో వేయం...."

ఇంటిగాలిరా లోపలికివెళ్ళి సామానులన్నీ విడు తుకవచ్చాడు నరసింహులు. పుస్తకాల కొయ్యపెట్టె, మూటలున్న ట్రంకు, పరుపూ, హెుత్తలూ.... అన్నీ సవారీ బండిలోకి చేరిపోయాయి. ఇక్కడొరికే టంత సేపట్లో యిల్లు నట్టబాట్టమై పోయింది.

"పెట్టెను తీసుకొచ్చి బండి కట్టు...."

మాట వెలువడకముందే సార్థంతో పున్నాడు నరసింహులు. అంతలో యిరువకమ్ముల గేసు కిలకిలాడిన నవ్వడి. అంతలో ఎప్పుడొచ్చిందో చేతు పట్టిన చిరుగంటలు గలగలాడిన ధ్వనం. ఇంటికి నాలుగావులాంటి గిత్తను తోలుకొచ్చి, బండికి పూన్చి గాటి అందుకున్నాడు నరసింహులు

గిత్త కదిలింది. గిత్తతోపాటు బండి. బండితో పాటు సత్యమూర్తి.

"బ్రతికిపోయావు గానీ, వెళ్ళిపోయావా పంకజాలూ!" వెనువెంటనే వీడ్కోలు.

బండి వెంకటాద్రి మేడ ఎదుటకు వచ్చి పట్టి బాటలో కలుసుకుంది. తల పైకెత్తి మేడ వైపు చూశాడు సత్యమూర్తి. వ్యక్తం చేయడానికి వీల్లేని కొండంత మూగ బాధను మోస్తున్న అతడి హృదయం బ్రద్దలై ముక్కలై పోతున్నట్టుంది. ఈ మేడలో ఎక్కడుందో పంకజం. మంచి గంధపుకొయ్యతో బొమ్మను చేసి మలయానిలం లాంటి మనసు నిచ్చి, అమృత కలశం లాంటి గుండె నిచ్చి భగవంతుడీ లోకానికి పంపించిన పంకజం రేపటి ఉదయం చిన్నబోయిన ఆ పూరింటిని చూచి ఎంతగా విలపిస్తుందో? ద్వారం దగ్గర నిల్చుని జాగ్రత్తగా ఉండమని చెబుతూ చీకట్లోకి జారిపోయింది, పంకజం. అదేనా ఆఖరుసారిగా కనిపించడం?


(సశేషం)


కుటుంబ నియంత్రణం
గర్భనిరోధానికి
స్త్రీలు సేవింపదగిన ఔషధము స్పెక్ టేబ్‌లెట్స్ (రిజిష్టర్డ్) గర్భమురాకుండేందుకు
తలికగానోటిలో వేసుకొని మింగే మందు. 12 రోజులు మందు వాడిన యెడల
గర్భధారణ కాకుండా చేయును..
ఒక్కొక్క పాకెట్టు 24 మాత్రలు వెల రు 12/- వి.పి. అదనము
ప్రతిచోట దొరుకును
ఇండియాలోను, విదేశాలలోను ఈమందువాడిన వారు అయాచితంగా అనేక యోగ్యతాపత్రము లను పంపియున్నారు...

SEENU & CO.,
28, K. TANDAVARAYA GRAMANI ST - MADRAS-21.
GRAMS: ORCAS. (ESTD 1946). PHONE 5535?
(ADVT. PERMITTED UNDER G.O. MS. NO. 1121 HEALTH)



రెక్స్ జెల్లీ

కంటికింపైనది - మంచిరుచిగలది - చాలామంచిది!
ఇదిగో చక్కనిదిగం ఫలహారము, దీనిని తయారుచేయుట ఎంతో సులభం. రెక్స్ జెల్లీ క్రిస్టల్సును వేడి నీటిలో కరిగించండి. తరువాత 1. పైంటు (20 ఔన్సులు) అగుటకు కావలసినంత చన్నీళ్లు కలపండి. దానిని ఒక అచ్చులోపోసి జెల్లీ గట్టిపడువరకూ కుంచు గర్ద మీద వుంచండి.
అది సులువుగా జీర్ణమయ్యే పుష్టికరమైన ప్రీతి యగు ఇంటి ఫలహారము, కోలుకుంటున్న రోగులకు కూడా దివ్యమైనది.
రెక్స్ జెల్లీ క్రిస్టల్స్ 6 రుచులలో లభించుచున్నవి: రాస్ బెర్రీ, స్ట్రాబెర్రీ, లెమన్, పైనాపిల్, ఆరెంజ్, చెర్రీ.


కార్న్ ప్రాడక్ట్స్ కో., (ఇండియా) ప్రయివేట్ లి.,
భారత దేశంలో ఏజెంట్లు: ప్యారీ అండ్ కంపెనీ, లిమిటెడ్

# ప్రియబాంధవి

(గతసంచిక తరువాయి)

అడవిలో మేడ మేడలో పంకజం. అంతా ఒక కల చిట్ట చివర దారుణాఘాతం. అఘాతంతో చెదరిపోతున్న తీయటి కల ....

"దిగులుగా ఉం దటయ్యా పంతులూ !"

అది పరామర్శ గాదు గాయంపైన మోపు తున్న కైజారు

"దమ్ములుండాలయ్యా పంతులూ ! లేకపోతే గమ్మునుండాలి. నీకు దమ్ములూ, లేవు గమ్మునా ఉండకపోయావు. ఏడువు. ప్రపంచంలోకి వెళ్లి వినిపిడిగా ఏడువు .."

మాటలు కటువుగా ఉన్నా ' నరసింహులు మనసులోని మృదుత్వాన్ని పోల్చుకో గలిగాడు సత్యమూర్తి

" నేనేం చేశానో వింటావా పంతులూ ! మేనమామ పిల్ల నివ్వనన్నాడు. వాళ్ళ వూరు వూరంతా ఒకటి ఐతేనేం, అమ్మాయి మన తట్టు ! రాత్రికి రాత్రే లేవుకొచ్చేశాను" క్షణంసేపాగి మళ్లీ కొనసాగించాడు నరసింహులు "నువ్వే చేశావు ? అసలు రేపావు అమ్మాయికి గాకుండా వెళ్లిపోతున్నావు రేపే మవుతుంది ? అమ్మాయిని తీసుకెళ్లి ఆ పుచ్చిన పళ్ల పుల్లయ్యకు కట్టబెట్టేస్తాడు తండ్రి ! నీతోబాటు ఆమె గూడా ఏడుస్తుందిలే ... "

జీవితపథంలో ఎదురైన అగాధాలపైన సంజాయిషీల వంతెనలు కట్టుకుని సాగిపోతారు మానవులు కొందరు మరికొందరి కలా వంతెనలు కట్టుకోడం చేతగాదు వాళ్ళ అగాధంలో కూలిపోతారు. మళ్లీ కోలుకోరు సత్యమూర్తి రెండవ తరగతికి చెందినవాడు

అందుచేతనే గావచ్చు, సత్యమూర్తికి సంజాయిషీ చెప్పుకోవా లనిపించలేదు

చెప్పడం పూర్తయిందేమో, నరసింహుల్ని పూర్వస్మృతులు ఆవహించుకుంటున్నాయి

"చనిపోయి స్వర్గలోకంలో ఉందా యిల్లాలు. పంచ ప్రాణాలు బిడ్డపైన పెట్టుకుని బ్రతికింది. ఆమె చనిపోతుండగా బిడ్డ నా చేతుల్లోనే ఉంది. బంగారంలాంటి బిడ్డ. పెరిగి పెద్దదైంది. ఏం లాభంలేవయ్యా పంతులూ ! గంగానమ్మ లాంటి సవతితల్లి తోడేళ్లలాంటి పిల్లలు ఎలుగుబంటి లాంటి కాబోయే మొగుడు ఈనగాచి నక్కలపాలుజేసినట్టుంది . . "

బండికి గట్టిన గిత్త జవనాశ్వంలా పరుగిడుతోంది క్రోసెడు దూరం ఎలా గడిచిపోయిందో ఏమిటో, చెట్ల సందుల్లో నుంచి స్టేషను దీపాలు కనిపిస్తున్నాయి అయిపోయిన పెళ్లికి మేళాలెందు కనుకున్నాడేమో, నరసింహులు గూడా మాటలు చాలించుకున్నాడు

స్టేషను వెనుక నేరేడు చెట్టుక్రింద ఆగింది బండి. గిత్తను వదిలించి బండిని దించేశాడు నరసింహులు వెంటనే పెట్టెల్ని గూడా దించాడు. దుప్పును తీసి పెట్టెలపైన వేశాడు. పాత్ర సామగ్రిని అందుకో బోతున్నాడు.

అప్పుడొక విచిత్రమైన శబ్దం వినిపించింది. చేతులకు తొడుక్కున్న గాజులు మెల్లగా కదిలిన చప్పుడు . .

"పంతులూ ! ఇలా రావయ్యా బాబూ ! ఏమిటిది ? ఎవరిక్కడ ?"

సవారీ కష్టంగా ఆ చివర కట్టిన మేదర తడిక కానుకొని ముఖాన్ని చీరచెరగులో దాచుకుని సన్నగా విలపిస్తోంది పంకజం.

నరసింహులకు నోట మాట రాలేదు

సత్యమూర్తి తన కళ్లను తానే నమ్మే స్థితిలో లేడు.

"నాదేం తప్పో చెప్పండి మేష్టారూ !" తడిక కానుకుని మంచుదెబ్బ తినిన తమ్మిపువ్వులా కుంచించుక పోయింది పంకజం. తడిసిపోయిన తరువాత రెక్కలు విదిలించుకుంటూ పైకి లేస్తున్న పావురాలకు మళ్లే గద్గదికమైన కంఠంలో నుంచి మాట లొక్కొక్కటిగా వెలువడుతున్నాయి. "నాన్నగారేదో చేయబోతున్నారని నాకు తెలుసు. అందుకు తగ్గట్టుగా, అర్ధరాత్రి దాటాక ఆయన నరసింహుల్ని వెంట బెట్టుకుని మేడ మెట్లు దిగారు గేటు దాటుకుని వెళ్తున్నారు. భయం

మధురాంతకం రాజారాం

నన్ను లోపల వుండనిచ్చింది కాదు. తలుపు తెరచుకుని పెరట్లోకి వచ్చాను అక్కడ నిల్చుంటే ప్రాకారాని కా వైపున ఏం జరుగుతున్నదో తెలియదు. అందుకని ప్రహరీ తలుపు గూడా తెరచుకుని బయటకు వచ్చాను. అక్కడికి నాన్నగారూ, నరసింహులూ చీకట్లో నీడల్లా కనిపిస్తున్నారు. అక్కడే నిల్చుంటే నేను వాళ్లకు కనిపించిపోతానేమోనని పాకలోకి వెళ్లిపోయాను పొద అడ్డమై పోవడంవల్ల పూరింటి దగ్గర ఏం జరుగుతోందో సరిగ్గా కనిపించలేదు. అంతలో అల్లంత దూరాన కనిపించాడు నరసింహులు. ప్రహరీ తలుపు పది బారల దూరంలో ఉంది ఏం చేయాలో తోచక బండిలో ఎక్కేశాను. నాకేం తెలుసు మేష్టారూ ! ఈ నరసింహులు బండికోసమే వచ్చాడు .... '

దేవుడి మూలకేసి తిరిగి తల పైకెత్తి చేతుల' జోడించేశాడు నరసింహులు "ఏడు కొండలవాడా! వెంకట్రమణా ! నువ్వు లేవేమోననుకున్నానురా బాబ రా ! తప్పు తప్పు నువ్వు లేకపోవడ మేమిటి'!' లెంపలు వాయించుకుంటున్నాడు నరసింహులు. హర్షాతిరేకమని చెప్పడం చప్పగా ఉంటుంది భగవత్సాక్షాత్కారం పొందిన భక్తుడిలా తన్మయత్వాన్ని భజిస్తున్నాడు నరసింహులు

కేలూత యిచ్చి పంకజాన్ని క్రిందికి దింపుకున్నాడు సత్యమూర్తి పైగుడ్డతో పంకజం కళ్లల్లో నిలిచిన అశ్రువుల్ని తుడిచేస్తూ "అందుకోసం ఏడుస్తున్నావా పంకజం ! తప్పుకాదూ ! ఇందులో నీ తప్పేముంది ? దైవికంగా జరిగిందిది. భగవంతుడే మన కలయికకు ఒప్పుకున్నాడు" అన్నాడు



తొలికోడి కూసింది

వేగుచుక్క పొడిచింది

పదిహేను నిమిషాలవరకూ అంతర్థానమైపోయిన నరసింహులు యిన్ని ఎర్రగన్నేరుపూలతో తిరిగి వచ్చాడు.

"పెట్టెలో దువ్వెనుందేమో చూడవయ్యా పంతులూ ! చిన్నమ్మగారు తల దువ్వుకోవాలి. పువ్వులు పెట్టుకోవాలి అత్తారింటికి వెళ్తూ ఏడుస్తారటమ్మా ఎవరన్నా ! నవ్వుతూ వెళ్లాలి" అంటూ పంకజాన్ని బుజ్జగించాడు

పంకజం తలదువ్వుకుందనీ, పువ్వులు పెట్టుకుందనీ, వేణీబంధంలో చిరునవ్వులు విరజిమ్ముతున్న ఎర్రగన్నేరు పువ్వుల అరుణకాంతులు వెన్నెల వాకల్లా పంకజం చెంపలపైకి ప్రాకి వచ్చాయనీ . ఇలా పొడిగించుకుంటూ పోతే

రూపించాయి. ఇందుకు సంబంధించిన వ్యతిరేక వాతావరణం వారికొక అవకాశాన్ని కలిగించాయి. అక్కడితో జాతీయోద్యమఘట్టం పూర్తి అయింది.

ఆ తర్వాత వచ్చిన స్వాతంత్ర్య సముపార్జన ఘట్టంలో కూడా 1942, 1952, 1962 అనే మూడు దశలు ఉన్నాయి. వీనిలో క్విట్ ఇండియా ఉద్యమాన్ని కాదన్న కమ్యూనిస్టుల మీదికి వ్యతిరేకోద్యమం, కాంగ్రెసులో వచ్చిన ముఠా తగాదాల కల్లోలం, ఎన్నికల ప్రచారం, కొత్త పార్టీల నిర్మాణం అనేవి ఉన్నాయి. ఇవి కలిగించిన వ్యతిరేక వాతావరణం విభిన్నమైనది.

జాతీయోద్యమంనాటి పరిస్థితులకు విరుద్ధమైనది కమ్యూనిజమనే సిద్ధాంతానికి, పార్టీకి వ్యతిరేకం అనుకూలం అనే వివాదం కొంత కాలం సాగింది. చివరకు అది ముఠా తగాదాలతో ఒక వ్యక్తికి—ఒక ముఠాకు జయం—అపజయం అనేదిగా మారింది. అదే చివరకు కొందరు వ్యక్తుల పట్ల, వారు అంటిపెట్టుకొని ఉండే ముఠాల పట్ల అభిమానం, ఆవేశ ప్రదర్శన, ఆదరంగా తయారైంది.

ఇదే ఇప్పటి స్థితిలో కూడా ఆంధ్ర ప్రదేశ్‌లో నిలిచివుంది. 1962 ఎన్నికల అనంతరం ఇది మరెలాంటి రూపాన్ని పొందగలదో ఎవ్వరూ చెప్పలేరు కాగా పార్లమెంటరీ కార్యక్రమాల్లో ఒకటికి రెండు అనుభవాలు పొందిన తర్వాత యువకుల్లో సహజంగా ఉండే ఆవేశం, అభిమానం, ఆశయం అనేవి క్రమక్రమంగా ఒక వ్యక్తినుంచి, ఒక ప్రాంతం నుంచి, ఒక ముఠా నుంచి, ఒక వర్గం నుంచి, ఒక పార్టీకి రూపాంతరం చెంది, విశాలమవుతూ చివరి కొక స్థిరత్వాన్ని పొందగలవు ఆంధ్రలో సోషలిస్టు, కమ్యూనిస్టు, రాయిస్టు, సేషనలిస్టులు, స్వతంత్ర అనిపించుకుంటున్న కొందరు యువకుల, పెద్దల, ప్రముఖుల జీవిత చరిత్రలు విమర్శనాదృష్టితో చూస్తే, ఈ సంగతి మనకు స్పష్టం కాగలదు

---

# ప్రియబాంధవి

కథ పూర్తయ్యే దెప్పుడు ? అయినా ఒకటి రెండు మాటలు మాత్రం చెప్పకతప్పదు.

తల దువ్వుకుని పువ్వులు పెట్టుకుంటూ "నువ్వింత మంచివాడవని అనుకోలేదు నరసింహులూ !" అంది పంకజం.

"మీకంటే మంచివాళ్ళా చిన్నమ్మగారూ ! మీకంటే మంచివాళ్ళు ప్రపంచంలో లేరు" అన్నాడ నరసింహులు.

"మరైతే మేష్టారు మంచివారు కారూ ?'

"ఆ సంగతి నా కేం తెలుసునమ్మగారూ ! మీకు తెలియాలి .... ?"

పంకజం నవ్వింది.

సత్యమూర్తి నవ్వాడు.

నరసింహులు నవ్వాడు.

చీకట్లు పోకార్చి జగతిని వెలుగు వెల్లువల్లో ముంచెత్తే ఉషాసుందరి మాట మరచిపోగూడదు అమెగూడా నవ్వింది ! ★

# ఆంధ్ర యువకుల...

(11-వ పేజీ తరువాయి)

కాని పలాయి రాష్ట్రాలనుంచి వచ్చే పెద్దలకు ఇది అర్థంకాదు.

మన యువకుల తత్వం, మన వాతావరణం సంగతి సందర్భాలు ఇలాంటివి కనకనే విజయవాడ పంత్ నగర్‌లో సమావేశమైన సుమారు 500 మంది ప్రతినిధులు చేసిన తీర్మానాలలో కూడా తాత్కాలికమైన ఆవేశం, తక్షణ ప్రయోజనాల దృష్టి మాత్రమే కానవస్తున్నది ఈ తీర్మానాలు మూడు రకాలుగా ఉన్నాయి. నేటి విద్యా విధానం "క్రమశిక్షణా రాహిత్యాన్ని" పెంచుతున్నదని ఖండిస్తున్న తీర్మానం నిర్మలమైన దృష్టిని సూచిస్తున్నది. అయితే "స్వయం క్రమశిక్షణా సంఘాలు" పాఠశాలలో ఏర్పడాలన్న సూచన విచిత్రంగా ఉంది పసివాడుగా తల్లిదండ్రుల నుంచి, విద్యార్థిగా గురువుల నుంచి, యువజనుడుగా పెద్దల నుంచి ఎన్నో సంగతులు నేర్వవలసిన "అపరిపక్వదశ" లో "స్వయం శిక్షణ" అనేది ఎలా ఆచరణసాధ్యమో అర్థం కాకున్నది. ఒకవేళ ఇది సుసాధ్యమైతే అందుకు ఆంధ్ర యువజన కాంగ్రెసును అభినందించవలసిందే.

ఎన్నికల ప్రచారానికి లక్ష మంది యువకుల సమీకరణ, ఎన్నికల్లో యువకులకు మూడవ వంతు మందికి కొత్తగా అవకాశం, పదేళ్ల పదవులలో ఉన్న పెద్దలు ప్రభుత్వ రంగంనుంచి

> ఒకతను జబ్బు పడ్డాడు. డాక్టరువచ్చి చూచి మందిచ్చి నేను చెప్పేవరకూ మంచం దిగకండని చెప్పి వెళ్ళిపోయాడు. కొన్నాళ్ళకతని జబ్బు తగ్గిపోయింది. అయినా డాక్టరు చెప్పలేదుకదా అని మంచం దిగడం మానేశాడు. కొన్ని రోజుల తర్వాత అతని స్నేహితు డొకతను వచ్చి ఆ డాక్టరు చచ్చిపోయాడన్న వార్తను అతని చెవిని వేశాడు. "అయ్యో నేనింక మంచం దిగడం ఎలాగా" అని బెంబేలు పడిపోయాడా మహానుభావుడు !
>
> వి. వి. రమణారావు (విశాఖపట్టణం)

విశ్రమించడానికి చేసినా తీర్మానాలు ఇప్పటి రాజకీయ వ్యవహారానికి అనువుగానే ఉన్నాయి కాని శ్రద్ధగా ఆలోచిస్తే, ప్రతిదఫా ఎన్నికలకు కొన్ని లక్షలమంది యువకులు ఐచ్ఛికంగా కాంగ్రెసు పతాకాన్ని చేబడుతున్నారు. ఎన్నికల ప్రచారం కోసం సొంత సొమ్ము అయినా—ఇది చెప్పుకోదగ్గ లక్షలు ఖర్చు చేస్తున్నారు. కాని ఇది తాత్కాలికమైపోతున్నది ఎన్నికల అనంతరం ఒక జెండాగాని, ఒక ఆఫీసు గాని, ఒక కరపత్రం గాని కనిపించదు ఇదే శోచనీయం. ఎన్నికల సందర్భంలో చేసుకొనే ఏర్పాట్లు "శాశ్వతం" గా నిలుపుకుంటే, ఒక సంస్థకు అవసరమైన వ్యవస్థ సులభంగా ఏర్పడుతుంది. ఇందుకు అటు ప్రదేశ్ కాంగ్రెసు శ్రద్ధ చూపదు ఇటు యువజన కాంగ్రెసు దృష్టి సారించదు.

కొంచెం దూరదృష్టితో ఆలోచిస్తే, ఈ ఎన్నికల కార్యాలయాలు అధ్యయన తరగతులకు, గోష్ఠులకు, సభలకు, శిక్షణకు నిలయాలు కావాలి. ఎన్నికల అనంతరం ప్రాంతాల వారీగా వోటర్లు ఎలా వోటు చేసిందీ, అందుకు సహేతుకమైన కారణాల పరిశీలన, వాటిని తొలగించే ప్రయత్నాలు కొత్త ధోరణిలో జరగాలి. ఏదో ఒక వ్యక్తినో, కులాన్నో, లెగనో దూషించడం, నెపం వేయడం, తద్వారా వ్యక్తిగతమైన కక్షలు పెంచుకొనడమనేది ప్రజాస్వామ్యం కాదు పార్లమెంటరీ వ్యవహారాల్లో విజయసాధన మార్గం కూడా కాదు. ఇప్పటికీ కాంగ్రెసులోని యువజనులకు ఈ కొత్త దృష్టి లేకపోవడం విచారకరం.

ఇక యువకులకు అవకాశ మివ్వాలనే నినాదం ఆకర్షణీయంగానే ఉంటుంది. కాని నిజ మాలోచిస్తే, ఈనాడు రాష్ట్ర నాయకత్వాన్ని చేపట్టియున్నది యువకులే మంత్రిపదవుల నుంచి పంచాయితీ సమితి సభ్యత్వం వరకు పదవులలో ఉన్న వారిని జిల్లాలవారీగా, ప్రాంతం వారీగా, రాష్ట్ర స్థాయిని చూచినప్పుడు పెత్తనం పదవులు పూర్తిగా యువకుల చేతుల్లోనే ఉన్నాయి. శ్రీ ప్రకాశం నుంచి శ్రీ సంజీవయ్య వరకు, గత పదిహేను సంవత్సరాల్లోను రాష్ట్రంలో అధికార పదవులు పొందడంలో వచ్చిన పరిణామాల చరిత్ర యావత్తు ఆంధ్ర యువకుల స్థిర—అస్థిరచిత్తుల వ్యక్తీకరణ చరిత్రే. చివరకు అనధికార పార్టీల చరిత్ర చూచినా ఇంతే కనక ఆంధ్రలో యువకులకు అవకాశాలు కొత్తగా ఒకరివ్వవలసిన అవసరం లేదు. వారే వానిని సృష్టిస్తారు లదే ఇంటా—బయటా వారి ప్రత్యేకత

ఈ ప్రత్యేక జాతీయోద్యమాలలో ఒకరకంగా ఆంధ్రజాతికి కీర్తి తెచ్చింది. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత కూడా, ఈ ప్రత్యేకతే మన పేరు నిలబెట్టింది. చివరకు సోషలిస్టు, కమ్యూనిస్టు ఉద్యమాల్లో కూడా మన యువకులు, వారి సమీకరణపద్ధతులు విశిష్టమైనవి, విభిన్నమైనవి కనుకనే ఈ పార్టీలలో కూడా (చివరకు కాంగ్రెసులో కూడా) వారు అఖిలభారత నాయకత్వం చేపట్టారు అందులోను తిరుగులేదనిపించుకున్నది నారి ఆంధ్రత్వం యువకతత్వం ★

వి. పి. నరసింహారావు.